# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 23, ఏప్రిల్ 2025 16 పేజీలు


# ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ జయకేతనం

రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు

అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి




2లో..


SVJC, The exemplary of Success in Inter Results

Sr. BiPC 994 E. Dileep H.No. 2535201673

Jr. MPC 468 Ch. Rajashekar Reddy H.No. 2535109035

992 992 992 992 991 989 989 988 988 988 987 987 987 968

466 466 465 464 464 463 463 462 462 462 437 437 435 434 434 432 431 430

and many more...

SVJC

SRI VENKATESHWARA JUNIOR COLLEGES

970 471 9111, 91770 11160, 98489 51775, 970 471 4111

BOYS CAMPUS : Matha Manikeshwari Complex, Railway Station Road, Karimnagar. Ph : 8978511090, (College Code: 35202)

GIRLS CAMPUS: Vavilalapally, Karimnagar. Ph : 0878-2222449, (College Code: 35212)

SREE CHAITANYA JUNIOR COLLEGES KARIMNAGAR

IPE - 2025 ఫలితాలలో "శ్రీ చైతన్య" ప్రభంజనం.

అత్యధిక మార్కులతో విజయభేరి మ్రోగించిన మా విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు

HEARTY CONGRATULATIONS

AMMIREDDY ABHYUDAYA 994/1000 BiPC 2535200999

RYAKAM VAISHNAVI 993/1000 MPC 2535212607

AKULA LAXMI HASINI 468/470 MPC 2535107065

ENUGALA AKHILA 437/440 BiPC 2535109229

OWSHHA SEENIVASAN 437/440 BiPC 2535106879

THUMMALA HARINI 492/500 CEC 2535111778

& Many More...

OUR CAMPUSES: CHRISTIAN COLONY BHAGATHNAGAR | MANKAMMATHOTA BSNL BUILDING | THIMMAPUR | REKURTY | RAMNAGAR

ADMISSIONS OPEN 2025-2026

COURSES OFFERED: M.P.C (JEE MAINS, ADVANCED & EAPCET) | Bi.P.C (NEET & EAPCET) | C.E.C (CA FOUNDATION) | M.E.C (CA FOUNDATION) | LONG TERM AND SHORT TERM COACHING FOR IIT, JEE & NEET

FOR ADMISSIONS CALL : 98485 87584, 99123 49038, 90009 93705, 98490 72929

Central Office: Y.N Rao Complex, Opp: Mission Hospital, Christian Colony, Karimnagar

M.RAMESH REDDY CHAIRMAN

The Pride of TELANGANA

ALPHORES JUNIOR COLLEGES

Success is a journey but not a destination. It's proven once again with Incredible & Invincible success in IPE I Year & II Year Results 2025

BiPC 997 J.ANJANA H.T.No. 2535210413

MPC 996 KUNA RUTHWIK H.T.No. 2535200737

Congratulations! Victorious ALPHORESIANS

MEC 988 V.RISHITHA H.T.No. 2533200111

MEC 988 V.AKSHAY VARDHAN H.T. 2535201906

CEC 987 B.GREESHMA H.T.No. 2535202204

MPC 468 MANY ALPHORESIANS

BiPC 438 MANY ALPHORESIANS

MEC 491 R.CHIDWILASA H.T.2533101203

CEC 493 P.BHAVAGNA H.T.2536102016

ALPHORESIANS for SENSATION.. STAFF for DEDICATION.. PARENTS for COOPERATION

Fabulous Record !

HYDERABAD: SUCHITRA ALWAL 91608 61444 | GHATKESAR 91601 28444 | KARMANGHAT 92468 34441 | NEW NALLAKUNTA 91608 67444 | HASTINAPURAM 91339 73444

KARIMNAGAR 91335 88857, 91602 94441 | JAGTIAL 92470 66444 | HANAMKONDA 91333 12830

MANCHERIAL 9160264443 | NIRMAL 91602 94446 | ARMOOR 91604 63444 | NIZAMABAD 91604 15444

# ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ జయకేతనం

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:
ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలకు చెందిన వివిధ విభాగాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులను సాధించినట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు..మంగళవారం కరీంనగర్ అల్ఫోర్స్ విద్యాసంస్థలో ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు.. సీనియర్ ఇంటర్మీడియట్ బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను జె. అంజనా 997 మార్కులు సాధించి రాష్ట్రములో అగ్రగామిగా నిలవడం జరిగిందన్నారు.11 మంది విద్యార్థులు 990 అపై మార్కులు సాధించారనీ తెలిపారు.ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు కె.రుత్విక్ 996 మార్కులతో రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో నిలవగా పి. శ్రీనిత్యరెడ్డి 995, యమ్. రుత్విక 995, ఎ. లక్ష్మీ ్మప్రసన్న 995, ఎస్. సేవిత 994, వి.ఋషికేష్ 994, యమ్. అక్షత 994, వి.సాహితి 994 ఎస్. కార్తికేయ 994. జి. లక్ష్మి ్మప్రసన్న 994. కె. వర్షిణి 994, యమ్. కీర్తి 994 మార్కులు సాధించి ఉన్నతస్థానంలో నిలిచారన్నారు. 128 మంది విద్యార్థులు 990 ఆపైన మార్కులు సాధించడం విశేషమని అన్నారు. 900 ఆపై మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 2293 ఉందన్నారు. ఎంఈసి

విభాగంలోను 1000 మార్కులకు గాను వి. అక్షయ్వర్ధన్ 988. వి. రిషీత 988, మార్కులు సాధించారన్నారు.

సీఈసీ విభాగంలోను 1000 మార్కులకు గాను బి. గ్రీష్మ 987 మార్కులు సాధించారనీ తెలిపారు. జూనియర్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఎస్. లహరి 468, హప్సహస్నాన్ 468, తహూరా నూర్ 468, టి. అన్విత రేడ్డి 468 ,సి. హెచ్. అమతౌరాజ్ 468, పి. కిర్తిశ్రీ 468, జె. ప్రసూనాశ్రీ 468 ఎన్. క్రిష్ణవేణి 468, జి. తరుణ్ 468, డి. నాగాసాగర్ 468, జె.ప్రణవ్జ 468, జి. సూర్యప్రకాశ్ 468, ఎ. శశివర్ధన్రెడ్డి 468, ఎల్. హాసిని 468, యమ్. శ్వేత 468, కె. పల్లవి 468, కె. అనుపమ 468, ఏ నిచిత 468, జి. తరుణ్ 468 జి. లక్ష్మి ్మప్రియ 468 అదేవిధంగా మొత్తం 20 మంది విద్యార్థులు 468 మార్కులు సాధించి అత్యుత్తమ స్థానంలో నిలిచారనీ వివరించారు. 66 మంది విద్యార్థులు 467 మార్కులు సాధించి అల్ఫోర్స్ ఖ్యాతిని మరింత పెంచారన్నారు.

బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను నభిలాతరీమ్ 438, జోహ మహవీష్ 438, సామాపిరదోష్ 438 మార్కులు సాధించాన్నారు. 10 మంది విద్యార్థులు 437 అపై మార్కులు, ఎంఈసి విభాగంలో 500 మార్కులకు గాను ఆర్. చిద్విలాస 491, మార్కులు, సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను పి. భవజ్ఞ 493 మార్కులు సాధించారన్నారు.

విద్యార్థులకు అత్యుత్తమ విద్యద్వారా సంచలనాత్మక విజయాలను నమోదు చేయవచ్చని నాణ్యమైన భోధన ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చు దానికి నిదర్శనం నేటి ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వీతియ సంవత్సర ఫలితాలే అని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాననీ తెలియజేశారు.ఇటివల ప్రకటించబడిన ఐ.ఐ.టి మెయిన్ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుతంగా రాణించారని, రాబోయే నీట్, ఎమ్సెట్ ఫలితాలలో కూడ అఖండ విజయం సాధిస్తారని అన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, పర్యవేక్షణ తో పాటు విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘనవిజయం సాధించడం జరిగిందన్నారు.ఇంటర్ ఫలితాలలో అద్భుత మార్కులు సాధించిన ఆల్ఫోర్స్ అణీముత్యాలను,వారి తల్లిదండ్రులను ఆయన అభినందించారు..







# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి

- ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష



రామగిరి, ప్రభాతవార్త:
యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని బేగంపేట, నవాబ్ పేట, కల్వచర్ల గ్రామాలలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందు బాటులో పెట్టుకొవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్ఆర్ఎస్పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సిఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ ్డెరెక్టర్ గౌతమ్లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతిపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు జె.అరుణ శ్రీ, డి.వేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షి ంచేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు.!! ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు.!! భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూ!!చ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారులపై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25శాతం రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్ఆర్ఎస్ 25శాతం రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో!! పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ఈఈ హౌసింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భూసమస్యల పరిష్కారానికి 'భూ భారతి '

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

సారంగాపూర్ ప్రభాత వార్త:



భూ సమస్యల సత్వర పరిష్కారానికి 'భూభారతి' పరిష్కారం చూపుతుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుసారంగాపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో భూ భారతి చట్టం పై మంగళవారం అవగాహన సదస్సులో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు.అనంతరం సారంగాపూర్ మండలానికి చెందిన 51 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 15 లక్షల56 వేల రూపాయల విలువగల చెక్కులను,17 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ ్మ పథకం ద్వారా మంజూరైన 17 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారుఆయన మాట్లాడుతూ రైతుల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు.భూ సమస్యల సత్వర పరిష్కారానికి 'భూభారతి' పరిష్కారం చూపుతుందని అన్నారు. భూభారతి చట్టం భూ సమస్యలు లేకుండా చేస్తుందన్నారు. రైతుల పక్షపాతిగా, వారి సమస్యలు పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా నష్ట పోయారని, స్థానికంగా భూ సమస్యలు పరిష్కరించే అవకాశం లేకూడా ఉండేదని,కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగారని, అధికారులు కూడా నిస్సహాయులుగా ఉండి పోయారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. భూ యజమానులకు లాభం చేకూర్చే ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. రైతులు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసా ఇస్తున్నామని, సన్నాలకు రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రూ.500 సిలిండర్ రాయితీ, 200యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపు ద్వారా పేదలకు సన్న బియ్యం, పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ, ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. భూమి పటం ఏర్పాటు ద్వారా భూ యజమానులు భూ హక్కులు భద్రంగా ఉంటాయన్నారుప్రజల్లో అపోహలు తొలగించే విధంగా అధికారులు కృషి చేయాలని ,రెవెన్యూ సదస్సు లు అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు.ప్రతి ఏటా డిసెంబర్ 31 నాడు రెవెన్యూ రికార్డులు భద్ర పరచడం,ఆన్లైన్ ద్వారా ప్రజల ముందు ఉంచడం గొప్ప విషయం అన్నారుఈ కార్యక్రమంలో ఆర్డివో మధు సూదన్, ఎమ్మార్వో జమీర్, ఎంపిడివో గంగాధర్,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణతో పేద ముస్లింలకు సంక్షేమ ఫలాలు

**మాజీ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

వక్ఫ్ చట్ట సవరణ ద్వారా అనేక ఏళ్లుగా గుత్తాధిపత్యం సాగిస్తున్న ఎంఐఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్ తదితర పార్టీల్లోన్ని ముస్లిం నాయకుల చెర నుంచి పేద ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందుతాయని మాజీ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి స్పష్టం చేశారు. వక్ఫ్ చట్ట సవరణ జనజాగరణ అభియాన్‌లో భాగంగా జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా స్థాయి కార్యశాల చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ముస్లింల కష్టాన్ని దోచుకుంటున్న ఎంఐఎం కబంధహస్తాల నుండి విముక్తిని కలిగించడానికే వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలుపరచడం జరుగుతున్నదని అన్నారు. మైనారిటీ వర్గాలకు బిజెపి వ్యతిరేకమని కుహనా సెక్యూలర్ పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ పేరుతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. దేశంలో మతాల మధ్య విద్వేషాలు రగిలించడంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని మండిపడ్డారు. కేవలం కొద్దిమంది ప్రయోజనం కోసమే వక్ఫ్ బోర్డును వాడుకుంటున్నారని, అలాంటి అక్రమార్కుల ఆటలకు చరమగీతం పాడటాన్ని భరించలేని వారే సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజాకోర్టులో కాంగ్రెస్, బిఆర్ఎస్ తదితర పార్టీల నిజస్వరూపాన్ని బయటపెడతామని గుజ్జుల హెచ్చరించారు. గ్రామగ్రామంలో కార్యశాల చేపట్టి ప్రజలకు నిజాలను వివరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనజాగరణ అభియాన్ కమిటీ జిల్లా కన్వీనర్ ఠాకూర్ రాంసింగ్, జంగ చక్రధర్ రెడ్డి, కమిటీ సభ్యులు ఎండి.ఫహీం, గుడ్ల వెంకటేశ్, సీనియర్ నాయకులు కడారి అశోకరావు, పల్లె సదానందం, సిలివేరు ఓదెలు, పర్శ సమ్మయ్య, పుట్ట రవి, ఉనుకొండ తిరుపతి, పెండ్యాల కుమార్, బెజ్జంకి దిలీప్ కుమార్, క్రాంతి ఠాకూర్, ఎండి.తాజొద్దీన్, సోడాబాబు, ముత్యాల సంతోష్, శ్రీవాసమూర్తి, కొమిరిశెట్టి రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం కేంద్రం లోని కస్తూ_ర్బా పాఠశాలలో చది విన ఇంటర్మీడియట్ విద్యార్థులు ఫలితాల్లో ప్రభంజనం చేశారు ప్రథమ సంవత్సరం విద్యార్థులు 96.1శాతం తో రెండవ సంవత్సరం 100శాతం ఫలితాలతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినారు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ బి నవ్య 426 / 470 బైపీసీలో టీ హాసిని 424 /440 రెండవ సంవత్సరం ఎంపీసీ లో ఎం 680 /1000 బైపిసి లో ఈ అక్షి త 618 / 1000 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల కు మంచి పేరు తీసుకువచ్చి ఫలితాలలో ప్రభంజనం చేసిన విద్యార్థులను హెచ్ఎం జ్యోతి అభినందించినారు అదేవిధంగా ఓదెల మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన పంజాల స్వాతి కేశవపట్నంలోని కస్తూరిబా పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఎంపీసీలో 464 / 470 మార్కులు సాధించిన పంజాల స్వాతి నీ పలువురు గ్రామస్తులు అభినందించినారు

## ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం... ఒకరు మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:

ఆర్టీసీ బస్సు డ్రైవర్ రాంగ్ రూట్ లో బస్సు నడుపుతూ నిర్లక్ష్యం చేయడం వలన బైక్ ను ఢీకొట్టడంతో రామ్ రెడ్డి అనే రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల ప్రకారం.... హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ బస్టాండ్ దగ్గర పరకాల డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు (టిఎస్ 03 యుబి 1124) డ్రైవర్ నిర్లక్ష్యంతో రాంగ్ రూట్‌లో బస్ ను నడుపుతుండగా బస్టాండ్ వద్ద గల యూటర్న్ వద్ద రాములపల్లి - కన్నూరు గ్రామానికి చెందిన వంటకాల రామ్ రెడ్డి అనే రైతు తన బైక్ ద్వారా రోడ్డు క్రాస్ అవుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో రామ్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సిఐ హరికృష్ణ, ఎస్ఐ వీరభద్రరావు, పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టినట్టు సిఐ హరికృష్ణ తెలిపారు.

## దేశంలో త్రాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలి

**డి ఎల్ పి ఓ వేణుగోపాల్**

ప్రభాతవార్త ఎలిగేడు:

వేసవి దృష్ట్యా గ్రామాల్లో మంచినీటి కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పెద్దపెల్లి డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్ అన్నారు మంగళవారం ఎలిగేడు మండల కేంద్రంలోని రక్షి త మంచినీటి బావిని పరిశీలించి క్లోరినేషన్ చేయాలన్నారు పైప్ లైన్లు లీక్ కాకుండా చూసుకొని నీకైతే వెంటనే రిపేర్లు చేయించాలన్నారు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల గ్రోత్ ఎలా ఉందని తెలుసుకొని పిల్లలకు పౌష్ఠహారం అందించాలన్నారు వీరి వెంట ఎంపీ ఓ కిరణ్, పంచాయతీ కార్యదర్శి అంజలి అంగన్వాడీ కార్యకర్త జ్యోతి లతో పాటు ఆయా ఉన్నారు

# నేరాలు-దారుణాలు

## గిరిజన తండాలలో ఎక్సైజ్ దాడులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలంలోని పలు గిరిజన తండాలలో మంగళవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. మండల పరిధిలోని నాగంపేట, సముద్ర లింగాపూర్, గజ సింగవరం లక్ష్మీ ్మపూర్ గిరిజన తండాలలో దాడులు చేశారు. 150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 14 లీటర్ల గుడుంబా, రెండు కిలోల పటిక ను స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా తయారుచేసి విక్రయిస్తున్న ఇరువురిపై కేసులు నమోదు చేశారు. అనుమానితులు, పాత కేసులలో ముద్దాయిలుగా ఉన్న బాదావత్ హంసి, భూక్య నాజీ, భూక్య చంద్రవ్వ, భూక్య తుకారాం, మాలోతు రాజవ్వ, భూక్య సుగుణ, బానోత్ నాన్కి, మాలోత్ లను స్థానిక తహసిల్దార్ మారుతి రెడ్డి సమక్షంలో బైండోవర్ చేశారు. దాడులలో ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, డిటి ఎఫ్ ఎస్ఐ శైలజ సిబ్బంది రాజు, కిషోర్ వర్మ, శంకర్, రాకేష్, సుమన్, హమీద్ పాల్గొన్నారు. గ్రామాలలో నాటు సార తయారీ, రవాణా, విక్రయం, నాటు సారాయికి ఉపయోగించే ముడి సరుకు రవాణా మరియు గంజాయి కి సంబంధించిన ఏ విషయము తెలిసిన సమాచారం అందించాలని ఎక్సైజ్ సిఐ ఈ సందర్భంగా కోరారు.

## ప్రమాదవశాత్తు బాలుడు మృతి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రానికి చెందిన దార క్రాంతిరాజ్ (19) అనే బాలుడు సోమవారం ఇంటి నుండి వెళ్లి సాయంత్రం వరకు తిరిగి రాకపోయే సరికి అబ్బాయి తల్లి, బంధువులు మంగళవారం చెక్ డ్యాం చుట్టూ పక్కల వెతుకుతుండగా చెక్ డ్యాం వద్ద నీటిలో బాలుడు తేలుతూ కనిపించడంతో ఆ బాలుడిని ఒడ్డుకు తీసి చూడగా మృతి చెందిన బాలుడు దార క్రాంతి రాజ్ యేనని తల్లి గుర్తించింది. కాగా బాలుడు కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదవశాత్తు జారీ పడి ఈత రాక నీటిలో మునిగి చనిపోయినట్లు తెలుస్తుందని ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. మృతుని తల్లి స్వప్న ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రామభద్ర బ్రిడ్జి పై రోడ్డు ప్రమాదం

### -- యువకుడి మృతి, భార్యకు గాయాలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని తనుగుల - గుంపుల రామభద్ర బ్రిడ్జిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా యువతికి గాయాలయ్యాయి. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన నెల్లి వంశీ (24)కి ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి చెందిన (స్వరూప) అర్పిత తో ఇటీవల వివాహం జరిగిందని, కళ్యాణ లక్ష్మి పత్రాలపై సంతకం చేసేందుకు సోమవారం ఉదయం ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి వెళ్లి పని ముగించుకొని సాయంత్రం భార్య, భర్తలు ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణంలో తనుగుల - గుంపుల వంతెన పై ఎదురుగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వంశీ మృతి చెందగా మృతుని భార్య(స్వరూప) అర్పిత కు గాయాలు కాగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. వివాహం కోసమని భూపాలపల్లి జిల్లాలో సింగరేణి లో కాంట్రాక్టు పనులు చేసే వంశీ గత 45 రోజుల క్రితం ఇంటికి వచ్చి ఇక్కడే ఉండిపోయాడు. ఈ తరుణంలో ప్రమాదం జరగడంతో కొత్తగా పెళ్లైన రెండు కుటుంబాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుని తండ్రి నెల్లి శంకర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్క భారతీయ పౌరుని బాధ్యత

**కథలాపూర్ ప్రభాతవార్త**

ఏఐసీసీ,పిసిసి పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం భాగంగా మంగళవారం తక్కలపల్లి బొమ్మెన గ్రామాల్లో పాద యాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు పాదయాత్రలో భాగంగా గౌరవ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి నిర్ణయం మేరకు కథలాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజుఉదయం తక్కళ్ల పల్లి బొమ్మెన గ్రామాల మీదుగా పాదయాత్ర నిర్వహించారు, ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్ లు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి ఒక్కరికి జనాభా నిష్పత్తి ప్రకారం వారి వారి హక్కులను, వెనకబడిన తరగతులకు అందించడం జరిగింది, వాటిని రాజ్యాంగం తెలుసుకోవడం ద్వారా మన హక్కులను మనం సక్రమంగా వినియోగించు కోగలం అని, రాజ్యాంగంపై అవగాహన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, తిరుపతి రెడ్డి, పంజల సత్యనారాయణ, జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంగం అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వైద్యారపు శ్రీహరి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెలి చాలా




సత్యనారాయణ,బీసీ సెల్ నాయకులు లింగ గౌడ్, వాకిటి రాజారెడ్డి ,అల్లం కొండ విజయ్, కారపు గంగాధర్, భూ పెల్లి సాయబ్, రాజ గంగారం, ఒటుళా పురం తుక్కయ్య,, నాసర్, తొట్ల అంజయ్య,మండల ఎస్సీ సెల్, యువజన కాంగ్రెస్, ఓబీసీ సెల్ , లీగ సెల్,గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు,అన్ని విభాగాల అధ్యక్షులు ,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ బూత్ కమిటీ సభ్యులు, మహిళా విభాగం, మైనార్టీ విభాగం, కిసాన్ సెల్ నాయకులు, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**భీమారం, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులు పండించిన తన ధాన్యాన్ని విక్రయించుకోవాలని వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దమ్మన్నపేట్ ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వంలో విద్యా విధానంలో సమూల మార్పులు తెచ్చినట్లు పేర్కొన్నారు.. ఐటిఐ లను ఏటిసీలుగా మార్చడం జరిగిందనీ, 42 కోట్లతో వేములవాడ నియోజకవర్గంలో రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలన ఒక్క టీచర్ ఉద్యోగం నింపలేదని కానీ 15 నెలల ప్రజా ప్రభుత్వం లో 12 వేల పై చిలుకు ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ వేయడం జరిగిందని అన్నారు.. పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అవసరకార్యాలు కల్పించకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వాతావరణ ప్రభావం వల్ల వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ధాన్యం తడవకుండా అన్ని రకాల ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

## ఐసీడీఎస్ సీడీపీఓ కాశపాక మణెమ్మ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంకితభావంతో కృషి చేద్దామని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ మణెమ్మ అన్నారు. కోరుట్ల పట్టణంలోని 24వ వార్డు గోవిందగిరినగర్, పద్మపురివాడ అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ్, పోషణ పక్షంలో భాగంగా తల్లులకు పౌష్టికాహారం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను గర్భిణీ, బాలింతలు, తల్లులు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనానికి సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని వివరించారు. పిల్లల ఎదుగుదలకు పోషక విలువలతో కలిగిన ఆహారం తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు, తక్కువ బరువు ఉన్న పిల్లలు లోపపోషణ లేకుండా శ్రద్ధ కనబర్చాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో అదించే పూర్వ




ప్రాథమిక విద్య గురించి తల్లులకు పరిపూర్ణ అవగాహన కల్పించారు. పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని, సంభాషణ, ఆట, కథ ద్వారా పిల్లలకు మానసిక మేధో వికాసం పెరుగుతుందని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసన చేయడం జరిగిందని వెల్లడించారు. ఎత్తు, బరువు, జబ్బ చుట్టు కొలత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ సుజాత, లక్ష్మి , ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ వెంకట్రావుపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్యాబ్ ల ద్వారా డిజిటల్ బోధన

**భీమారం, ప్రభాతవార్త**

మండలంలోని వెంకట్రావుపేట పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ట్యాబ్లెట్ ద్వారా డిజిటల్ బోధన చేయనున్నారు. ఈ పాఠశాల పీఎంశ్రీ పాఠశాలగా ఎన్నికవడం విద్యార్థుల పాలిట వరంగా మారిందని తమ పిల్లల కి అందుతున్న సౌకర్యాలు గురించి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు.డిజిటల్ బోధనలో భాగంగా విద్యార్థులకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా బోధించడం తో పాటు ఉచితంగా ట్యాబులు అందించి వైఫై ఇంటర్నెట్ సౌకర్యం కూడా అందిస్తున్నారు. పాఠశాలలో ఇప్పటికే 20 కంప్యూటర్లతో ల్యాబ్ ఉందని, అటల్ టిమ్కరింగ్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ వంటి సౌకర్యాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. ప్రతి సంవత్సరం విద్యార్థులకు విజ్ఞాన విహార యాత్రలు ఏర్పాటు చేస్తున్నారు.ఇతర ఏ ప్రైవేట్ పాఠశాలల్లో ఇటువంటి సౌకర్యాలు లేవని, కావున ఎంతో విలువైన సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తున్నందున



తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్య మైన విద్యను పొందాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఈ సౌకర్యాలు అందాలని పాఠశాల ఉపాధ్యా యులు ఇప్పటికే రాగోజీపేట, ఒద్యాడ్, వెంకట్రావుపేట, కాచారం గ్రామాల్లో బడిబాట కార్య క్రమాన్ని నిర్వహించారు.ప్రతి ఇంటికి వెళ్లి ఉన్న సౌకర్యాలు ,నాణ్యమైన విద్య గురించి వివరించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి, రత్నాకర్, గంగాధర్, కనకయ్య, రహీమ్,రాజేష్, సునీత, రజిత, పావని, రమాదేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఎల్ ఓ సి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్

**కోరుట్ల రూరల్, ప్రభాత వార్త**

కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన కురుమ రాజవ్వ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరమైంది. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్ళగా తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి 75 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేయించారు. ఎల్ఓసి మంజూరు చేయించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ఒకటిన్నర సంవత్సరంలోనే అన్ని విధాలా ఆగమయిపోయిన తెలంగాణ

**గోదావరిఖని, ప్రభాతవార్త.** రాష్ట్రం బంగారు తెలంగాణగా మారడానికి ఎంతో దూరం లేదనుకుంటున్న సమయంలో కోడిపిల్లను గ్రద్ద తన్నుకుపోయినట్లు దూరదృష్టిలేని దురాశాపరుల చేతులలోకి అధికారం వెళ్లిపోయిందని, గత ఒకటిన్నర సంవత్సరంలోనే రాష్ట్రం అన్ని విధాలా ఆగమయిపోయిందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ పేర్కొన్నారు. తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ కొత్తగా ఆవిర్భవించిన రాష్ట్రాన్ని పురిటిబిడ్డలా సాకారని, పది సంవత్సరాల పాటు అహరమం శ్రమించి, మేధోమథనం చేసి, రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేయడానికి పథకాలు రచించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ధాన్యాగారంగా మలిచారని, సాగు జలాలకు, వనరులకు లోటులేకుండా చేసి, పదేళ్లలోపే రాష్ట్రాన్ని దేశంలోని అభివృద్ధి చెందిన రాష్ట్రాల సరసన నిలిపారని తెలిపారు. ఒకప్పుడు వలసల జిల్లాగా పేరు పొందిన పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసి, ఎటుచూసినా పుష్కలమైన జలధారలు పారించారని, పొట్టను చేతిలో పెట్టుకుని వలసలు పోయిన వారంతా తిరిగి వచ్చి తమ పొలాలలో బంగారం పండిరచారని, ధాన్య సమృద్ధిలో మిగులు రాష్ట్రంగా తెలంగాణా ఏర్పడిరదని, అయితే కేవలం సంవత్సరన్నర లోపే ఈ పరిస్థితి అంతా తారుమారయిపోయిందని, ఈనాడు రాష్ట్రంలో నెలకొని ఉందని పేర్కొన్నారు. ఈ దుస్థితికి కారణం కేవలం రాష్ట్రంలో ఈనాడు రాజ్యమేలుతున్న అసమర్థపాలననేనని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 27న వరంగల్‌లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ప్రజలను జాగృతం చేయాలని కెసిఆర్ భావించారని, ఈ సభలను జయప్రదం చేయడం తెలంగాణాను ప్రేమించే ప్రతి ఒక్కరి కర్తవ్యమని, బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ విషయాలన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి సభలను జయప్రదం చేసే కర్తవ్యాన్ని నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త.** అంతర్గాం మండలం పెద్దంపేటలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతకు అండగా ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పాలనలో భాగంగా సన్న వడ్లు పండిరచిన వారికి బోనస్‌గా ఎటువంటి కోత లేకుండా ధాన్యం కొనుగోలు చేపడుతున్నట్లు తెలిపారు. సన్న వడ్లకు 500 రూపాయలు ఇవ్వడమే కాకుండా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పెంద్యాల మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉరుమెట్ల రాజలింగం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్ది తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు కుమార్ గౌడ్,!! కిషన్ సెల్ అధ్యక్షులు పల్లె రవీందర్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఊరెటి మహేష్, తమ్మనవేని కుమార్, బుస్సాక సాగర్, ఉప్పుల అశోక్, వేల్పుల కుమార్, ఉప్పుల వెంకటేష్, పెద్దల రమేష్, పెంద్యాల సాగర్, మహిళా నాయకురాల్లు, గ్రామ రైతులు తదితరులున్నారు.

## ఇంటర్ 2025 ఫలితాలలో జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజీల విద్యార్థుల ప్రభంజనం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు రెండో సంవత్సరం ఫలితాలలో జగిత్యాలలోని ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజీల విద్యార్థులు సత్తా చాటారు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను హఫ్సా హస్నాయన్ 468, సౌందర్యకారి లహరి 468,వి అంజన 467, అనుగంటి నిషిత 467,ఎం ప్రత్యూష 466 పి నవ్య 466 బి అనన్య రెడ్డి 466జి చరిత 466చరణ్ 466 మార్కులు సాధించారు మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో పల్లె భవజ్ఞ 493ఎండి సంసియా 492అర్షా తనీమ్ 491 మహీరా బాశ్రీ 491 కే మోనిక 490 అయేషా ఫిర్దోస్ 490 మార్కులు సాధించారు మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో సోబియా తస్నామ 436 మార్కులు రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలోవి ప్రసీద 994వర్షిత్ 993కృష్ణవేణి 992ఫిర్దోస్ 992ఏ నిశిత 991పి మైథిలి 991ఎన్ శ్రీయుక్త 990 మార్కులు సాధించారు రెండవ సంవత్సరం బైపిసి విభాగంలోసలేహా తభసుమ 990 మార్కులు సాధించారు. ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఆల్ ఫోర్స్ సంస్థల అధినేత నరేందర్ రెడ్డి అధ్యాపక బృందం అభినందించారు.

## పీసీసీ అధ్యక్షుడు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన జడ్పీ చైర్పర్సన్ దావ వసంత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అభ్యుదయ గ్రామమైన లక్షీ మ్రపూర్ గ్రామ సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రైతులకు వ్యవసాయం ఆంధ్ర ప్రాంతం వారు నేర్పించార్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు తెలంగాణ రైతులకు ఆంధ్రప్రాంతం వారు వ్యవసాయం నేర్పించారని పీసీసీ అధ్యక్షుడు మాట్లాడడం యావత్ తెలంగాణ సమాజాన్ని అవమాన పరిచినట్టే అని అన్నారు రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతులను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు మహోత్సవ వేడుకలు జరుపుకోవడం ఏంటి అని ప్రశ్నించారు తెలంగాణ రైతులు వెయ్యేళ్ళ క్రితమే దక్కన్ ప్రాంతంలో వరి ధాన్యం పండించిన చరిత్ర ఉందన్నారు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు స్వంత రాష్ట్రంలో ఉన్నమని సోయి లేకుండా సమైక్య ఆంధ్ర పాలకుల మన్ననల కోసం ప్రకులడుతున్నారు అని తెలంగాణ వ్యవసాయ చరిత్ర తెలియని వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర కోసం కొట్లాడనీ వ్యక్తులు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ కు పాలకులు కావడం తెలంగాణ ప్రజల దురదృష్టం అని అన్నారు దేశానికి అన్నం పెడుతున్న తెలంగాణ రైతులను అవమానించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వెంటనే తెలంగాణ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి లేదంటే రాబోయే రోజుల్లోనే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారు అని జగిత్యాల జిల్లా రైతుల పక్షాన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు ఆనందరావు తుమ్మ గంగాధర్ పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ జడ్పీటీసీ మహేష్ మాజీ సర్పంచ్ లు ప్రవీణ్ గౌడ్ గంగారాం మాజీ ఎంపీటీసీ స్వప్న శ్రీనివాస్ సునీతా లక్మన్, పాక్స్ డైరెక్టర్ పొచమళ్ళు నాయకులు విజయ్ వెంకటేష్ గంగారెడ్డి రాంకిషన్ గంగారెడ్డి లక్ష్మణ్ శేఖర్ విజయ్ జనార్ధన్ రామ స్వామి నరేష్ రాజు కందుల శేఖర్ తిరుపతి యూత్ నాయకులు హరీష్ సన్నిత్ రావు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## ప్రభుత్వ కళాశాలల్లోనే ఉత్తమ విద్య

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే అత్యుత్తమ విద్య లభిస్తుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినులను ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణబిగారితో కలిసి కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు ప్రైవేట్ కళాశాలతో పోటీపడుతూ అత్యధిక మార్కులను సాధించడం అభినంద నీయమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నతిని సాధించాలని సూచించారు. సిఇసి ద్వితీయ సంవత్సరంలో 971 మార్కులు సాధించిన మానుపాటి వర్ష, ద్వితీయ సంవత్సరంలో 928 మార్కులు సాధించిన బడే గ్రీష్మ , ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 465 మార్కులను సాధించిన సానియా మీర్జా, బైపిసి ప్రథమ సంవత్సరంలో 430 మార్కులు సాధించిన నజాలియా నస్రా, బైపిసి ద్వితీయ సంవత్సరంలో 961 మార్కులు సాధించిన షిఫా మెహరీన్ లను బొకేలు, శాలువాలతో కలెక్టర్, నోడల్ అధికారి సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కొట్టాల తిరుపతిరెడ్డి, ఈదురు రాజయ్య, ఎస్ .సునీత, ఎం.శ్రీలత, వి.శిల్ప, జే.మాధవి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీ.ఆర్.ఎస్ రజతోత్సవ సన్నహక సమావేశాలు

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని రంగసాగర్, కోల్వాయి, చిత్రవేనీ గూడెం, తుంగుర్ గ్రామల లొ త్వరలో జరగబోయే బీఆర్ఎస్ 25వ రాజతోత్సవల సభ గురించి బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు సుమన్, మాజీ జెడ్పిటిసి కొలుమూల రమణ ల ఆధ్వర్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కోలుముల రమణ సుమన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా త్వరలో జరుపుకోబోయే రజతోత్సవాలలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల నిలబెట్టుకోవడంలో విపలమైందని బీఆర్ఎస్ పార్టీకి ప్రజలలో ఆదరణ ఏమాత్రం తగ్గలేదని ప్రజలందరికీ బి ఆర్ ఎస్ పార్టీ గుర్తుకొస్తుందని బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు పార్టీని ప్రజలలో చిరస్థాయిగా నిలిపాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగసాగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు శాఖ పురం లక్ష్మణ్, మల్లయ్య ,శ్రీనివాస ,రాజమోళి, రాజేందర్ రాకేష్ సతీష్ నరేందర్, కొలువై గ్రామ శాఖ అధ్యక్షుడు రామకృష్ణ సతీష్, రంగు మల్లేష్, చెట్ల శ్రీనివాస్ బేర అశోక్ , చిత్రవేణి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు తొడసం మలు , చిక్రం రాజు, తుంగూరు గ్రామ శాఖ నాయకులు శీలం లింగన్న, కిషన్ రాజశేఖర్,మరియు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థుల విజయకేతనం

### ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

మంగళవారం రోజున విడుదలైన ఇంటర్ ఫలితాలలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలలో 88 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పరీక్ష రాయగా 69 మంది విద్యార్థులు పాసైనట్లు ద్వితీయ సంవత్సరం 76 మంది పరీక్షలు రాయగా 70 మంది ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపల్ వేణు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో కొడిమ్యాల ప్రభుత్వ కళాశాలలో బైపిసి ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పెద్ది అశ్విత 440 మార్కులకు గాను 403 మార్కులు సాధించి ప్రథమ సంవత్సరంలో కళాశాల మొదటి స్థానంలో నిలిచింది. రెండవ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న రెక్కల లీనాశ్రీ 1000 మార్కులకు గాను అత్యధికంగా 972 మార్కులు సాధించి కళాశాల ద్వితీయ సంవత్సర టాపర్గా నిలిచింది. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు.



# జగిత్యాల వార్త



## వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు

**బీర్పూర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్లో 41 శాతం..**

**సెకండ్ ఇయర్ లో 73 శాతం విద్యార్థులు పాస్..**

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం జూనియర్ కళాశాలలో మంగళవారం రోజువిడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో బీర్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బైపిసి సెకండియర్ విద్యార్థిని బోరే రోషిని 957 మార్కులతో కళాశాల టాపర్ గా నిలిచింది.. అదేవిధంగా సెకండియర్ పరీక్ష ఫలితాలలో 73 శాతం ఫస్ట్ ఇయర్ పరీక్ష ఫలితాలలో 41 శాతం విద్యార్థులు పాసయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. గ్రూపుల వారిగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు. బైపిసి బోరే రోషిని 957/1000గుమ్ముల హారిక ఎంపీసీ 925 /1000మేడి అజయ్ ఎంపీసీ.921 పూదూరి శ్రీవాణి సిఇసి. 830/1000 రుచిత హెచ్ఈ సి లో 614/1000.ఫస్ట్ ఇయర్ విద్యార్థులు చీర్నేని రాగిణి 402/470 ఊరడి సమత 402/440 గుర్రాల రమ్య 400/500 కోట మహేష్ 261/500 మార్కులు తో ఆయా గ్రూపులలో టాపర్లుగా వచ్చినారు అని తెలిపారు. కాలేజ్ టాపర్గ నిలిచినటువంటి విద్యార్థిని విద్యార్థులు అందరిని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అభినందించారు. గతంలో కొంటే మంచి ఫలితాలు సాధించామని ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాసైన విద్యార్థిని విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి మార్కులు

జగిత్యాల టౌన్ ప్రభాత్ వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2025 ఇంటర్ ఫలితాల్లో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులతో సత్తా చాటారుఫస్ట్ ఇయర్ బై పి సి సాంబారు హిమవర్షిని...433/440 స్టేట్ 3 వ ర్యాంక్,బై పీ సి 2వ సంవత్సరం గడిపెల్లి హాసిని...990/1000 , ఏం పి సి 2 వ ఇయర్ శ్రీమంతుల లాస్య 989/1000 ఏం పి సి మొదటి సంవత్సరం శ్రీపాద మీనాక్షి 462/470, బోరుగల్ల హంసిక462/470, గుమ్ముల రోహిత 462/470, చిట్యాల చరణ్య462/470సిఇసి 2వ సంవత్సరం ఆకుల సాత్విక 946/1000మంచి మార్కులతో జగిత్యాల పట్టణానికి రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకు రావడం జగిత్యాల కు గర్వకారణం అని కళాశాల ను అత్యంత క్రమశిక్షణ తో ఎలాంటి లాభాపెక్ష లేకుండా విద్యార్థులకు మంచి చదువు చెపుతున్న కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ లను, విద్యార్థులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## తలనీలాల సేకరణ కిరాణం దుకాణాలకు వేలం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

శ్రీ లక్షీ మ్రనరసింహస్వామి దేవస్థానం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ వారి ఆధ్వర్యంలో తలనీలాలు, కిరాణా దుకాణాలకు వేలం మంగళవారం రోజున నిర్వహించారు. ఇట్టి వేలంలో తలనీలాల సేకరణకు గాను 8లక్షల 2వేల రూపాయలు, కిరాణా దుకాణం నిర్వహణకు గాను 9లక్షల 2వేల 9వందల రూపాయలు వేలం పై వచ్చినట్లు తెలిపారు. ఇట్టి వేలంపాట కాలపరిమితి 1 జూన్ 2025 నుండి 31 మే 2027 వరకు రెండు సంవత్సరంలకు గాను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు, ఆలయ కార్యనిర్వహణాధికారి, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్, ప్రభాతవార్త:



ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడ్పుల పుష్పలత అన్నారు.మండలంలోని సాతారం, చిట్టాపూర్, ముత్యంపేట,మొగిలిపేట,సిరిపూర్ గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి చైర్మన్ అంతడపుల పుష్పలత, వైస్ చైర్మన్ నారాయణ రెడ్డిలు మంగళవారం ప్రారంబించారు.ఈ సందర్భంగా చైర్మన్ పుష్పలత మాట్లాడుతూ.. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి ఏ గ్రేడ్ రకం 2320/ ,కామన్ గ్రేడ్ రకం 2300/ మద్దతుధర పొందాలని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని తూకంవేసి మిల్లులకు రవాణా చేసి రైతులకు మద్దతుధర అందేవిధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వీర్ సింగ్,ఏ.పి.యం. దేవరాజ్, సి.సి.లు.రమేష్, లక్ష్మీ మ్రాజం,రాజు,స్రవంతి, రైతులు, మహిళలు పాల్గొన్నారు..




## జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థికి సన్మానం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



సమగ్ర శిక్ష జగిత్యాల రాష్ట్రీయ ఆవిష్కర అభియాన్ జిల్లా స్థాయి మ్యాథమెటిక్స్ అండ్ సైన్స్ పోటీల్లో జిల్లాస్థాయి ప్రథమ స్థానంలో నిలిచిన జగ్గాసాగర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కొమ్ముల పెల్లె హరిని ని బిజెపి మెట్పల్లి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్ రెడ్డి,బిసి సెల్ మండల అధ్యక్షుడు భోగ గంగాధర్ లు మంగళవారం జగ్గాసాగర్ లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాజ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించిన హరిణికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, విద్యార్థిని విద్యార్థులను అన్ని కాంపిటేషన్ పోటీలలో రాణించేందుకుగాను అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు కోటగిరి ప్రభాకర్, అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొట్టాల శ్రీనివాస్,డబ్బ రమేష్, జలంధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు. ఆదర్శ పాఠశాలలో సెకండ్ ఇయర్ లో ఎంపీసీ సాయి ప్రియ 968, సెకండ్ ఇయర్ బైపిసి సింధుజ 959, సిఇసి అఖిల 842 మార్కులను సాధించారు. ఫస్ట్ ఇయర్లో ఎంపీసీ జహరిని 462, బైపిసి పి రామ 420, ఇంద్రని 405 మార్కులు సాధించారు. ఇదిలా ఉండగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు తమదైన శైలిలో ప్రతిభను చూపెట్టారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో ఏ సౌజన్య 939, ఏ రజిత 971, సెకండ్ ఇయర్ బైపిసి లో పి సింధు 974, ఎస్ ధరణి 946, సిఇసి సెకండియర్ లో టీ గంగోత్రి 891, ఏ శాలిని 800, హెచ్సి సెకండియర్ బి వరుణ్ 766, కే కొండ స్వామి 610, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో కే అక్షయ 455, ఎం అశ్విత 440, బైపిసి ఫస్ట్ ఇయర్ లో కే నవీన 412, ఎస్ హిందూజా 385, సీఈసీ ఫస్ట్ ఇయర్ కే రతిక 458, వి లోకేష్ 452, హెచ్ ఈ సి దిహారిక 313, ఈ అర్చన 310, మార్కులు సాధించారు కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఆసం సంజీవ్, అధ్యాపకులు సంతోష్ కుమార్, అనుష, మధు, చందులు అభినందించారు.

## అంగన్వాడీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ దినోత్సవం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బండలింగాపూర్,చౌలమద్ది గ్రామాల్లో అంగన్వాడీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే,సిబిఈ ఈవెంట్స్ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తల్లులకు,పిల్లల అభివృద్ధి కార్డ్స్ ఇచ్చి వివరించడం జరిగింది.అలాగే 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లల బరువులు,ఎత్తులు తీసి తల్లులకు వివరించడం జరిగింది.స్థానికంగా దొరికే కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు,చిరుధాన్యాలు విరివిగా తీసుకోవాలని సూచించారు. పెరటి తోటల ప్రాముఖ్యతను,పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత హ్యాండ్ వాష్ శానిటేషన్ గురించి ప్రత్యేకమైనటువంటి సలహాలు,సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దీప,గంగమని,భాగ్యలక్ష్మి మ్ ,వెన్నెల,ఏఎన్ఎం అనీలా,ఆశకార్యకర్త వాణి, మహిళలు,కిషోర బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజోత్సవ సభకు విరాళం ఇచ్చిన లబ్ధిదారులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ క్లస్టర్లో గల గ్రామాల ముఖ్య నాయకులు బస్సు ఇన్చార్జిలతో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సమావేశం గురించి దిశా నిర్దేశం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27 లోపల జెండా గద్దె లన్నీ సిద్ధం చేసుకుని 27 ఉదయం గ్రామ గ్రామాన జెండా ఎగర వేసుకొని గులాబి దండుల బయలుదేరి సభను విజయవంతం చేయాలని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్యాణ లక్ష్మి మ్ ద్వారా లబ్ది చెందిన కల్లెడ గ్రామానికి చెందిన మహిళలు బిఆర్ఎస్ రజోత్సవ సభ సమావేశానికి దారి ఖర్చులకు గాను ఐదువేల రూపాయలు విరాళంగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రావు పాక్స్ చైర్మన్ సందీప్ రావు మాజీ సర్పంచ్ తిరుపతి నాయకులు లింగన్న శ్రీపాల్ మోహన్ మహేష్ తిరుమల్ సునీల్ మల్లేశం మొగిలి రాజేశం శ్రీనివాస్ అంజి రమేష్ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఇంటర్మీడియట్ 2025 ఫలితాలు విడుదల

ఇంటర్ నోడల్ అధికారి నారాయణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో జరిగిన ఇంటర్మీడియట్ ఫస్టియర్ సెకండియర్ జనరల్ మరియు ఒకేషనల్ విద్యార్థుల పరీక్ష ఫలితాలను మంగళవారం ఇంటర్ బోర్డు సెక్రటరీ శవల్ కృష్ణ ఆదిత్య విడుదల చేసినట్లు ఇంటర్ నోడల్ అధికారి నారాయణ మంగళవారం ప్రకటనలో తెలిపారు ఈ ఫలితాలో జగిత్యాల జిల్లాలో ఇంటర్ ఫస్టియర్ జనరల్ కోర్సులలో 56.34 ఒకేషనల్ కోర్సులలో46.54 ఇంటర్ సెకండియర్ జనరల్ కోర్సులలో 68.73 మరియు ఒకేషనల్ కోర్సులలో 65.88 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు ఫస్ట్ ఇయర్ లో గత విద్యా సంవత్సరం కంటే 4.65 శాతం ఉత్తీర్ణత పెరిగింది సెకండ్ ఇయర్లో 4.4 ఉత్తీర్ణత పెరిగింది .ఈ పరీక్షలలో ఉత్తీర్ణులు కాని విద్యార్థుల కోసం మే 22వ తేదీ నుండి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు విద్యార్థులు ఏదైనా సబ్జెక్టులో తక్కువ మార్కులు వచ్చినవని, రీకౌంటింగ్ రీ వెరిఫికేషన్ చేయించుకునే విద్యార్థులు రేపటినుండి ఈనెల 30వ తారీకు మధ్య నిర్ణీత ఫీజు చెల్లించి ఫలితాలను నిర్ధారించుకొనవచ్చునని, స్కాన్డ్ జవాబు ప్రతిని పొందవచ్చని తెలియజేశారు

## 10 కోట్లతో అగ్రహారం డిగ్రీ కళాశాలకు బాలికల హాస్టల్ మంజూరు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని అగ్రహారం డిగ్రీ కళాశాలలో బాలికల హాస్టల్ నిర్మాణానికి 10 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఎడ్యుకేషన్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.కాగ గతంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కళాశాలలో జరిగిన ఒ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కలశాల ప్రిన్సిపల్,విద్యార్థినీలు కళాశాలలో హాస్టల్ వసతి సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, హాస్టల్ నిర్మాణం చేయవలసిందిగా కోరుతూ వినతి పత్రం అందించారు .వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి బాలికల హాస్టల్ నిర్మాణం చేపట్టవాల్సిందిగా కోరగా తక్షణమే స్పందించి హాస్టల్ నిర్మాణం కోసం 10 కొట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కాగా బాలికల హాస్టల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సత్తా చాటిన కాకతీయ విద్యార్థులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ ఫలితాల్లో గోదావరిఖనిలోని శ్రీ కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. మంగళవారం ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలవ్వగా, ఈ ఫలితాల్లో కాకతీయ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించి, మార్కుల ప్రభంజనాన్ని సృష్టించారు. సెకండియర్ ఎంపిసిలో 994, 991, బైపిసిలో 992, 989, సిఇసిలో ఇద్దరి విద్యార్థులు 982 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపిసిలో 467, నలుగురు విద్యార్థులు 466, 465, బైపిసిలో 434, 433, 431, సిఇసిలో 488, ఇద్దరికి 486, ఎంఇసిలో 467 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు కళాశాల చైర్మన్ ఆకుల శ్రీనివాస్ పూలబొకే అందజేసి అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.

## ఎల్లమ్మ హుండీ ఆదాయం రూ.44 వేలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గల మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ హుండీ ఒక్క రోజు అన్ని విధాలా ఆదాయం రూ.44,267/ లు సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కాంతారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులోభాగంగా వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన ఆదాయము రూ.37155/, అమ్మవారి హుండీలు లెక్కించగా వచ్చిన ఆదాయము రూ.7112/,మిశ్రమ వెండి 9 గ్రాములు,మిశ్రమ బంగారం 0.115 మిల్లి గ్రాములు వచ్చినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు, కూకట్ల రాజేందర్, రేండ్ల గంగాధర్,మాత లక్ష్మి మ్,తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ జూనియర్ కాలేజ్ విద్యార్థినికి స్టేట్ ర్యాంక్



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ జూనియర్ కాలేజీ చెందిన గొండ హరిణి ఎంపిసి మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించి స్టేట్ 7 ర్యాంకును సాధించడం జరిగింది ఈ విజయాన్ని పురస్కరించుకుని విద్యార్థినిని కాలేజీ ప్రిన్సిపాల్ ఇల్లెందుల ప్రభాకర్, స్వర్ణలత, మహేష్, నరేష్, రాజేందర్, ఉజ్వల, శ్రీనివాస్ అభినందించారు.

# సిరిసిల్ల వార్త

## ధాన్యం కొనుగోలు జాప్యంపై రైతుల ధర్నా రాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు జాప్యాన్ని నిరసిస్తూ రైతులు సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని ఐకెపి కేంద్రం వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అధికారుల తీరుపై రైతులు భగ్గుమన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఐకెపి కేంద్రాలలో ధాన్యం కొనుగోలు జరగడంలేదని పలువురు రైతులు అధికారులు తీరుపై మండిపడ్డారు. ధాన్యం రవాణా జరగకపోయి, కొనుగోలు కేంద్రంలో దాదాపు 200 ధాన్యం బస్తాలు నిల్వ ఉన్నట్లు రైతులు వాపోయారు. రైతుల పట్ల అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. కలెక్టర్, తహసిల్దార్ వచ్చి సమాధానం చెప్పాలని రైతులు



డిమాండ్ చేశారు. కొనుగోలు జాప్యంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆకాశంలో మబ్బులు నెలకొని ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్థితి నెలకొని ఉందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలును వేగవంతం చేసి, కేంద్రాల నుండి ధాన్యాన్ని రవాణా చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో ప్రభుత్వ కళాశాల విజయం కేతనం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రములో ఉన్న ప్రభుత్వ కళాశాల విద్యార్థులు జయ కేతనం ఎగుర వేసినట్లు ప్రిన్సిపాల్ దేవరాజం తెలిపారు. ప్రథమ సంవత్సరములో 80మంది విద్యార్థులు హాజరు కాగా 41మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరములో 76మందికి గాను 57మంది ఉత్తీర్ణత పొందారు. ప్రథమ సంవత్సరములో 385/440 ప్రణయ్ కుమార్, 367/440ప్రియాంక, ద్వితీయ సంవత్సరములో సాగర్ 986/1000,ఉదయశ్రీ 918/1000 మార్కులతో టాపర్ గా నిలిచారు. అంతేకాకుండా రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరములో 101 మందికి గాను 68మంది, ద్వితీయ లో 106 కు గాను 94 మంది పా సైనట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. మొదటి సంవత్సరములో పర్ణిక, మోక్షిత, శిరీష, ద్వితీయ లో దీరజ, శ్రావ్య, రజిత టాపర్ లుగా నిలిచినట్లు పేర్కొన్నారు. ప్రయివేట్ కళాశాలలకు దీటుగా ఉత్తీర్ణత పొందిన విద్యార్థుల కు తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## వేసవి దృష్ట్యా జరిగే దొంగతనాలపై జిల్లా పోలీసుల ప్రత్యేక దృష్టి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

వేసవిలో పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఊళ్లకు వెళ్లే వారు,ఇంటి బయట నిద్రించేవారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ బి గీతే మహేష్ ప్రజలకు సూచించారు. వేసవి కాలంలో జరిగే చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందని, రాత్రి వేళల్లో గ్రామాల్లో పట్టణాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నామనారు. జిల్లా పరిధిలోని ప్రజలు జాగ్రత్తలు తీసుకోని పోలీసు వారికి సహకరించాలని సూచించారు .ఊరికి వెళ్తున్నప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రజలకు పలు సూచనలు చేశామన్నారు.ఇంట్లోని బంగారు అభరణాలు, నగదును భద్రపర్చుకోవాలని లేదా బ్యాంక్ లాకర్లో భద్రపర్చుకోవడం క్షేమం అన్నారు.వేసవి దృష్ట్యా ఇంటి బయట నిద్రించే సమయంలో విలువైన బంగారు ఆభరణాలు లేకుండా చూసుకోవాలి



అదేవిధంగా ఆదమరచి నిద్ర పోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బీరువా తాళాలు ఇంటిలోనే ఉంచకుండా తవ ఎవెంట తీసుకొని పోవాలని సూచించారు.ఊరికి కానీ, యాత్రలకు వెళుతున్నట్లు సోషల్ మిడియాలో పోస్ట్ చేయరాదు అన్నారు.విలువైన వస్తువులు, వ్యక్తిగత విషయాలను ఇతరులకు చెప్పరాదు అన్నారు. ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టంను, సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలి సూచించారు .ఐపి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ ఇంటి స్థితిగతులను మొబైల్లో వీక్షించవచ్చు అన్నారు.ఇంటిలోపల మరియు బయట లైటు వేసి వుంచాలనారు.అపార్ట్మెంట్లో సిసి కెమెరాలు లేదా వాచ్మెన్ ను తప్పక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సంబంధిత పోలీస్ స్టేషన్, విపిఓ, పిఓ కానిస్టేబుల్ సమాచారం ఇవ్వగలి, అట్టి అధికారుల మొబైల్ నంబర్ దగ్గర ఉంచుకోవాలి అన్నారు.

## రాజ్యాంగ రక్షణకు కృషి చేయాలి



ఇల్లంతకుంట, ప్రభాతవా

మండలములోని తిప్పాపురం, జంగం రెడ్డిపల్లి, అనంతారం, రహీంఖాన్ పేట గ్రామాలలో కాంగ్రెస్ మండల ఇన్చార్జ్ సూర దేవరాజు ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టారు. పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ను,రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అవమానించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య యాదవ్, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, అధికార ప్రతినిధి పసుల వెంకటి,మహిళా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, డైరెక్టర్లు రజినీకాంత్,రాజేశం,కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కేతిరెడ్డి నవీన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యం సేకరించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త



యాసంగి పంట కొనుగోలు లో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన వరి ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. మన జిల్లాలో ఇప్పటి వరకు 241 కొనుగోలు కేంద్రాలకు గాను 239 కేంద్రాల ప్రారంభం చేసి 198 కొనుగోలు కేంద్రాల నుంచి 16 వేల 22 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు.సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ లు సిరిసిల్లలో అపెరల్ పార్క్ లో మరియు ఇతర చోట్ల అవసరమైన ఇంటర్మీడియట్ గోడాములను గుర్తించి ధాన్యం తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన రైస్ మిల్లర్లకు సామర్థం ప్రకారం ధాన్యం అలాట్మెంట్ చేయాలని అన్నారు. మిల్లు అలాట్మెంట్ కాని కొనుగోలు కేంద్రాలకు సమీపంలో గల అపెరల్ పార్క్ లో ఇంటర్మీడియట్ గోదాము నందు ధాన్యం భద్రత కోసం బుక్ చేయాలని అన్నారు. రైస్ మిల్లుల సమస్య కారణంగా ఎక్కడా ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని కలెక్టర్ సూచించారు.రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని అన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 2 లారీలను అందుబాటులో పెట్టాలని, ధాన్యం రవాణా ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఎఓ అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## యాదవులు రాజకీయంగా ఎదగాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

యాదవులు రాజకీయంగా ఎదగాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన దేవేందర్ యాదవ్ ను యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు ఐక్యతతో ఉండి హక్కుల కోసం పోరాటం చేసి రాజకీయంగా ఎదగాలని కోరారు. ప్రతి గ్రామంలో యాదవులను ఐక్యతగా ఉండే విధంగా తన వంతు బాధ్యత నిర్వర్తిస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు సంఘటితంగా ఉండి ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చెవుల మల్లేశం, అగ్గతి రాజు శ్రావణ్ యాదవ్, కృష్ణ కాంత్ యాదవ్, మహేష్ యాదవ్, గొడుగు దేవయ్య, యాదవ్ రవి యాదవ్ మల్లేశం యాదవ్ అన్వేష్ కృష్ణమూర్తి, నాగరాజ యాదవ్.ఎలుక రాజు. మల్లేశం. అన్వేష్. కృష్ణమూర్తి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

దమ్మన్నపేటలో ముందస్తు బడిబా

గంభీరావుపేట, ప్రభాతవార్త:ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్రావు తెలిపారు. మంగళవారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో ఉపాధ్యాయులచే ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అర్హత కలిగిన విద్యార్థుల వద్ద కు వెళ్లి వారి పేర్లను నమోదు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. వారి నుండి మంచి స్పందన లభించినట్లు ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సమైక్య సంఘాల అధ్యక్షురాలు జ్యోతి, సీనియర్ ఉపాధ్యాయులు బోయన్నగారి నారాయణ, తాడూరి సంపత్ కుమార్, మారేపల్లి రాజు, గుడి కాడి కొమురయ్య, శనిగరం నారాయణ, అజ్మీర కవిత, జడల విజయశ్రీ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, శైలజలతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ స్ఫూర్తితోనే రేవంత్ సర్కార్ ముందడుగు

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండల పరిధిలోని గంగిపల్లి , కొండపల్కల గ్రామాల్లో సింగిల్ విండ్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేయాలన్న సంకల్పంతో పని చేయగా, ఆయన స్ఫూర్తితోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఆశయంతో ముందుకు సాగుతున్నారన్నారు. అందులో భాగంగానే మహిళలను అన్నిరంగాల్లో ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తోందన్నారు. ఆ క్రమంలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు అంతేకాకుండా ప్రభుత్వ పథకాల్లోనూ వారికి సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నల్ల గోవింద్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, డైరెక్టర్లు వాల అంజిత్ రావు, మాడ తిరుపతిరెడ్డి, సుధగోని తిరుపతిగౌడ్, ముల్కల సుధా రాణి, పంజాల శ్రీనివాస్, మీస సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎం.రామకృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు దూలం దేవేంద్ర వీరస్వామి, చలగంటి సంపత్, మండల యూత్ అధ్యక్షుడు కొంద్ర సురేష్, పంజాల సంపత్, రావుల పెద్ద రవి, చిన్న రవి, సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య,నాగిశెట్టి రాజయ్య, కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ రాములు, అయిత అనిత, లంబు సరిత, కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి..

## గురుకుల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే..

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..

మానకొండూర్, ప్రభాతవార్త :

ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల కన్నా ప్రభుత్వ పాఠశాల,కళాశాలల విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండలం దేవంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. జేఈఈ మెయిన్స్ లో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన విద్యార్థి ఎస్.అనురాగ్ తోపాటు జేఈఈ మెయిన్స్ లో క్వాలిఫై అయిన మరో 12 మంది విద్యార్థులను ఎమ్మెల్యే శాలువాలు కప్పి సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. సందర్భంగాతీ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువుల్లో రాణిస్తున్నారనడానికి ఇక్కడి విద్యార్థులు జేఈఈ పరీక్షల్లో సాధించిన ఉత్తమ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్ లో రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకు సాధించడం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. ర్యాంకు సాధించిన అనురాగ్ తోపాటు జేఈఈ లో క్వాలీఫై అయిన మరో 12 మంది విద్యార్థులపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే ఉత్తమ ఫలితాల సాధనకు తోడ్పడిన అద్యాపక బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఆయన అభినందించారు. విద్యార్థులను చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని అధిగమించడానికి సాధన చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. క్రమశిక్షణ,పట్టుదలతో చదివితే విజయం మన సొంతమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జగన్నాథం, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోంద్ర సురేష్, దూలం దేవేంద్ర, నాగిశెట్టి రాజయ్య,బండి మల్లేశం, గుడాల మహేందర్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, కొంద్ర సురేష్, అంజయ్య, జీడి శ్యామ్,బుర్ర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# స్టేట్ ర్యాంక్ సాధించిన ఎంజెపి బాయ్స్ స్టూడెంట్ డి. వినయ్ 468/470

## -- మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల విద్యార్థుల ప్రభంజనం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలో ఎంజెపి బాయ్స్ జూనియర్ కళాశాల విద్యార్థి డి. వినయ్ 468/470 మార్కులు సాధించి స్టేట్ టాప్ ర్యాంక్ నిలిచాడు. మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. కమలాపూర్ ఎంజెపి బాయ్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థి డి. వినయ్ ఎంపీసీలో 468/470 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించాడు. ఇంటర్మీడియట్ సెకండియర్ లో ఎంపీసీ లో ఎం. శ్రావణ్ కుమార్ 985/1000, మార్కులు సాధించి కాలేజ్ టాపర్‌గా నిలిచాడు. బైపిసి సెకండియర్ లో అంజి వరుణ్ 978/1000 మార్కులు, సీఈసీ ఫస్టియర్ లో జై విశాల్ 475/500 మార్కులు సాధించి కాలేజీ టాపర్లుగా నిలిచారు. ఇంటర్మీడియట్ లో రాష్ట్రస్థాయి మార్కులు సాధించడంలో అధ్యాపక బృందం విద్యార్థుల కృషి ఫలితంగా ఈ విజయం సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ కవిత సంతోషం వ్యక్తం చేశారు. విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల ఆవరణలో బాణసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 95 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 57 మంది ఉత్తీర్ణులైనారు. ప్రథమ సంవత్సరంలో 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్ లో 87 మంది పరీక్షలకు హాజరుకాగా 76 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 81 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పి. సాత్విక 465/470 మార్కులు సాధించి కాలేజ్ టాపర్ గా నిలిచింది. కే. నిఖిల 463/470 మార్కులు సాధించి కాలేజీ రెండో స్థానంలో నిలిచింది. సెకండ్ ఇయర్ లో హర్షిత 961/1000 సాధించి కాలేజీ టాపర్ గా నిలిచింది. ఇంటర్ ఫలితాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అనిత, అధ్యాపక బృందం అభినందించారు. కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల నుండి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫస్ట్ ఇయర్ లో 57 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైన్నారు. 82.4 ఉత్తీర్ణత శాతం సాధించారు. సెకండ్ ఇయర్ లో 47 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 91.48 ఉత్తీర్ణత శాతం సాధించారు. కాగా ప్రథమ సంవత్సరం ఎంపీసీలో సిహెచ్ దివ్య 466/470 మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలిచింది. సెకండ్ ఇయర్ ఎంపీసీలో జి. మనస్విని 963/1000 సాధించింది. ఎం. పావని 962/1000 మార్కులు సాధించింది. కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అర్చన, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.



# చెన్నమనేని రమేశ్‌పై CID ఫోర్జరీ కేసు నమోదు...

వేములవాడ ప్రభాత వార్త:

వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ పై తెలంగాణ సీఐడీ ఫోర్జరీ కేసు నమోదు చేసింది. ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదైంది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన చెన్నమనేని రమేశ్‌పై వివిధ చట్టాల కింద సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.ఈ మేరకు సీఐడీ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు కేసు దర్యాప్తు ప్రారంభించినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో భారత శిక్షా స్మృతి (ఐపీసీ) సెక్షన్ 465 (ఫోర్జరీ), 468 (దొంగ పత్రాలు తయారు చేసి మోసం చేయడం), 471 (దొంగ పత్రాలను అసలైనవిగా ఉపయోగించడం) కింద కేసు నమోదైంది. అలాగే పాస్‌పోర్ట్ చట్టం 1967 లోని సెక్షన్ 12, విదేశీయుల చట్టం 1946 సెక్షన్ 14, పౌరసత్వ చట్టం 1955 సెక్షన్ 17 కింద కూడా చెన్నమనేని రమేశ్‌పై ఆరోపణలు మోపబడ్డాయి.చెన్నమనేని రమేశ్‌కు జర్మన్ పౌరసత్వం ఉండి, పలుమార్లు బెర్లిన్‌కు ప్రయాణాలు చేసిన విషయాలను తన ఫిర్యాదులో ఆది శ్రీనివాస్ వివరించారు. ఈ క్రమంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను మోసం చేయడమే కాకుండా వేములవాడ నియోజకవర్గ ఓటర్లను కూడా మోసం చేశారని ఆయన ఆరోపించారు. “చెన్నమనేని రమేశ్ చట్ట ప్రకారం శిక్షార్హుడు. ఆయనపై ఫిర్యాదు చేయడానికి ముందు హైకోర్టు తీర్పు ప్రతిని పొందడం, న్యాయ నిపుణులతో చర్చించడం జరిగింది” అని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.వేములవాడ నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలి తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఎమ్మెల్యేగా గెలుపొంది, దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టిస్తూ ఎమ్మెల్యేగా కొనసాగిన రమేష్ బాబు వేములవాడ నియోజకవర్గం ప్రజలను మోసం చేశాడు కాబట్టి ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.



# మాదకద్రవ్యాల నివారణకై అవగాహన కార్యక్రమాలు

## -- ఏసిపి శ్రీనివాస్ జీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

మాదకద్రవ్యాల వినియోగం, నివారణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. మంగళవారం హుజురాబాద్ శివారులోని కేసి క్యాంపులో గల ఏసిపి కార్యాలయంలో ఏడిసిఎస్ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులకు యాంటీ డ్రగ్ కంట్రోల్ సభ్యులకు సమన్వయం ఉండడం కోసం ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగిన నష్టం పై విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాలు, సోషల్ మీడియాలో గోడచిత్రాలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.
ప్రమాదకర ప్రాంతాల్లో నిఘా పెంచేందుకు సాంకేతికత వినియోగం, పెరిగిన గస్తీలు, కమ్యూనిటీ వాచ్ ప్రోగ్రామ్‌లు వంటి వ్యూహాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బ్లూ కోల్ట్ బృందాలు విద్యాసంస్థలను నియమితంగా సందర్శించి ప్రాముఖ్యత కలిగిన పోలీసింగ్ నిర్వహిస్తాయని, ఏడిసి సభ్యులకు ప్రస్తుత మాదకద్రవ్యాల రకాలపై, వాటి మూలాలు పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్డిపిఎస్ చట్టంలోని సంబంధిత విభాగాలు, శిక్షల గురించి విద్యార్థులకు, ఇతర సమాజ సభ్యులకు తెలిసి ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల సమస్యను సమగ్రంగా ఎదుర్కొనడం కోసం ఆరోగ్య, విద్య, సామాజిక సంక్షేమ శాఖల మధ్య అంతర శాఖల సమన్వయం అవసరమని అన్నారు. సమాజంలో మాదకద్రవ్య వాడకానికి కారణమవుతున్న సామాజిక ఆర్థిక అంశాలపై గుర్తించాలన్నారు. దీర్ఘకాలిక పరిష్కారాల కింద విద్య, ఉద్యోగావకాశాలు, సామాజిక మద్దతు వ్యవస్థలపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఈ సమీక్షా సమావేశంలో హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్, ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ, పోలీసులు, సభ్యులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో సాన్వి విద్యార్థుల అఖండ విజయం

*కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ లోని రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాల డిఫెన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత శాతంతో పాటు రాష్ట్ర స్థాయి ఉత్తమ మార్కులు సాధించారని చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ అన్నారు. మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కళాశాలకు చెందిన విద్యార్థులు సాధించిన మార్కుల వివరాలు వెల్లడించారు.. అందులోద్వితీయ సంవత్సరంలో రాచకొండ రాజు 985, పల్లె శివరాం 975 మార్కులు సాధించినట్లు వివరించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో పనస అజయ్ 464, దిడ్డి అభినయ్ 459, సీఈసీలో దూలం సిద్దార్థ 474 మార్కులు సాధించి ప్రథమ స్థానాల్లో నిలిచారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల



చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మునిందర్ మాట్లాడుతూ సాన్వి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ తో పాటు డిఫెన్స్ ఉద్యోగాలకు సిద్ధమవుతూనే ఇంటర్మీడియట్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధించడంతో విశేషమన్నారు. ఐఐటీ వంటి పోటీ పరీక్షల్లో కూడా ప్రతిభ కనబరచడం గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుడు మోహన్, జనార్దన్, నవీన్ జగదీశ్వర్, మమత పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఇంటర్ లో ఎస్సార్ విద్యార్థుల ప్రతిభ

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో కరీంనగర్ జిల్లాలోని ఎస్సార్ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఎస్ఆర్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ర్యాంకుల పంటను పండించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను తిమ్మాపూర్ మండలం అలుగునూర్ లోని ఎస్ఆర్ కళాశాలలో జోనల్ ఇన్చార్జ్ నేదూరి తిరుపతి ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్ సెకండియర్ లో 990 మార్కులకు పైగా ఎంపీసీ విభాగంలో 45మంది విద్యార్థులు, బైపీసీ లో నలుగురు సాధించినట్లు జోనల్ ఇంచార్జి తెలిపారు. అలాగే ఇంటర్ ఫస్టియర్ లో ఎంపీసీ విభాగంలో 465మార్కులకు పైగా 63మంది విద్యార్థులు, బైపీసీ లో 435 మార్కులకు పైన ముగ్గురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారన్నారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో కాసర్ల భవాని, అబ్దుల్ రయాన్ లకు 994 మార్కులు, సింధూజ 993 మార్కులు సాధించగా, 992 మార్కులను 16 మంది సాధించారు. ఇంటర్ బైపీసీ ద్వితీయ సంవత్సరంలో బి సహస్ర 993 మార్కులు, కదిరి స్ఫూర్తి, కొత్తపెల్లి జాహ్నవి 992 మార్కులు, నాదే పూజిత 991 మార్కులు సాధించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో బండి ప్రతిష్ట, మండలోజి వైశాలిని 468 మార్కులు, ఏడూరి విద్యార్థులు 467 మార్కులను సాధించారు. బైపీసీ మొదటి సంవత్సరంలో హజమా హవీన్ 436 మార్కులు, దాడి శివాని కీర్తన వాసవి 435 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, ప్రిన్సిపల్స్, అధ్యాపకులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో ఎంట్రన్స్ పరీక్షల్లో ర్యాంకులు సాధించి మంచి కోర్సుల్లో చేరాలని సెకండియర్ విద్యార్థులకు ఆయన సూచించారు. భవిష్యత్తుకు ఇంటర్ మార్కులు పునాది అని సూచించారు. అలాగే సెకండియర్ లో సైతం మంచి మార్కులు సాధించి విద్యాసంస్థలు పేరు నిలబెట్టాలని మొదటి సంవత్సరం విద్యార్థులకు సూచించారు. తమ యాజమాన్యం, అధ్యాపకుల కృషితోనే ర్యాంకులు సాధించామని విద్యార్థులు చెప్పారు. విద్యార్థులను విద్యాసంస్థలు చైర్మెన్ వరదా రెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, డీజీఎం వాసుదేవ రెడ్డి, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు అభినందించారు.



## ఇంటర్ ఫలితాల్లో ఢిల్లీ జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

*కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:*

ఇంటర్మీడియట్ ఫలితాలలో కొత్తపల్లి ఢిల్లీ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ స్థాయిలో మార్కులు సాధించినట్లు కళాశాల చైర్మెన్ కొత్త సతీష్





రెడ్డి తెలిపారు... మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఢిల్లీ జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించిన మార్కుల వివరాలు వెల్లడించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 467, 466, 465 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో 990, 989 మార్కులు సాధించినట్లు వెల్లడించారు. అదేవిధంగా మొదటి సంవత్సరం సిఈసిలో 488 మార్కులు, ద్వితీయ సంవత్సరం సిఈసి లో 942 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు.. కళాశాల చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## యశోదలో విజయవంతంగా కాంప్లెక్స్ వాస్కులర్ సర్జరీ

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో తీవ్రమైన ఎడమ కాలు నొప్పి, వాపు, ఫుట్ అల్సర్ వంటి గాయాలతో బాధపడుతున్న 52 సంవత్సరాల ఎన్. కృష్ణమూర్తి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని ప్రముఖ వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్ తెలిపారు.. మంగళవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ లో ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు.. సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్ ,ఎండో వాస్కులర్ సర్జన్, డయబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్ నేతృత్వంలోని ఉత్తమమైన నిపుణుల బృందం ఎడమ సాధారణ ఇలియాక్ ధమని (సి.ఐ.ఎ) స్టెంటింగ్, సాధారణ తొడ ధమని, ఉపరితల తోడ ధమని (ఎస్.ఎఫ్.ఎ), ఫిమోరల్ అర్టరీ (ఎస్.ఎఫ్.ఎ. పూర్వ టిబియల్ ఆర్టరీ (ఏ.టి.ఎ) యాంజియోప్లాస్టీ వంటి చికిత్సను ఎటువంటి అడ్డంకులు లేకుండా విజయవంతంగా పూర్తయిందన్నారు. కృష్ణమూర్తి ఎడమ కాలి బొటనవేలుకి గాయం కావడంతో ఎడమ కాలు నొప్పి, వాపు, పాద్లో పుండు వంటి సమస్యలతో 13 నవంబర్ 2024 హాస్పిటల్లో జాయిన్ అవ్వడం జరిగిందన్నారు. పేషంట్ కి పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ (పి.ఏ.డి.) ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. వ్యాధి యొక్క తీవ్రత దృష్ట్యా, అనుభవంతులైన వైద్య బృందం ఐవీ యాంటీబయాటిక్స్ తో చికిత్స అందించినట్లు తెలిపారు. పేషంట్ రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడానికి, లక్షణాల నుండి ఉపశమనం పొందేందుకు స్టంటింగ్, యాఇజియోప్లాస్టితో సహా సమర్థవంతమైన వాస్కులర్ సర్జరీని చేయడం జరిగిందన్నారు. ఈ కేసు ముదిరిన వయస్సు, మధుమేహంతో కూడిన తీవ్రమైన పెరిఫెరల్ ఆర్టరీ వ్యాధికి ఒక అద్భుతమైన ఉదహరణ అని తెలిపారు. ఖచ్చితమైన ప్రణాళిక ,నిర్ధారనతో మేము రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించగలిగామని తెలిపారు. అనుభవంతులైన వైద్యుల పర్యవేక్షణలో కృష్ణమూర్తి త్వరగా కోలుకుని నవంబర్ 18, 2024 న డిశ్చార్జ్ అయ్యారన్నారు. గత 30 సంవత్సరాలుగాహైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగూడ, మలక్పేట, హైటెక్ సిటీ), 5వేల పడకలు కలిగి ఉన్న అతి పెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే, అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుందన్నారు. అరుదైన, సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తున్నామని వివరించారు. యశోద హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు...



## జోరందుకున్న ఐకేపీ ధాన్యం కొనుగోళ్లు

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండలం లోని ఏడు ఐకేపీ వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జోరందుకున్నాయి. మంగళవారం నాటికి



130 మంది రైతుల ద్వారా దాదాపు 8వేల క్వింటాళ్ళ ధాన్యం కొనుగోళ్లు జరిగినట్లు, గత ఐదు రోజుల నుండి రైతు డేటా ఎంట్రీ కూడా కొనసాగుతుందని, ఇప్పటి వరకు 66మంది రైతుల డేటా ఎంట్రీ పూర్తి అయిందని ఇందులో 9మంది రైతు ఖాతాల్లో సుమారు 13లక్షల రూపాయల కొనుగోలు సొమ్ము కూడా జమ అయిందని ఐకేపీ ఏపీఎం మట్టెల సంపత్ తెలిపారు. వీరు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా రైతు సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలంటున్నారు. ప్రస్తుతం బొమ్మనపల్లి, ఇందుర్తి, కొండాపూర్, ఉల్లంపల్లి, చిగురుమామిడి, గాగిరెడ్డిపల్లి, ఒగులాపూర్ గ్రామాల్లో ఐకేపీ ధాన్య కొనుగోళ్లు జరుగుతున్నాయి.

## మా ప్రభుత్వ బడికి రమ్మంటూ ఇంటింటి సందర్శన

### లంబాడిపల్లి లో ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలం లోని లంబాడిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంపు కోసం ఉపాధ్యాయులు ఊరి బాట పట్టారు. ఇందులో భాగంగా గత మూడు రోజుల నుండి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ పాఠశాల లో అన్ని వసతులతో బాటు ఇంగ్లీష్ మీడియం తరగతుల నిర్వహణ, కథల పుస్తకాల లైబ్రరీ, ఆటవస్తువులు, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత మధ్యాహ్న భోజనం, ఒకే రంగు కోడ్ కలిగిన ఉచిత దుస్తులతో బాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో తగు శిక్షణ కూడా ఇవ్వబోతున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఇనుకొండ లింగారెడ్డి, ఉపాధ్యాయులు ముద్రకోల మురళి ఇంటింటి ప్రచారం లో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. తమ పాఠశాల లో విద్యార్థుల కు కంప్యూటర్ శిక్షణ, అవగాహన తరగతుల నిమిత్తం దాతలు ఎవరైనా ముందుకు వచ్చి కంప్యూటర్స్ డొనేట్ చేయాలని కోరుతున్నారు. ప్రస్తుతం 1నుండి 5వ తరగతి వరకు ఈ పాఠశాల లో విద్యా బోధన చేస్తున్నారు. 21మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో రాబోవు విద్యా సంవత్సరానికి విద్యార్థుల నమోదు సంఖ్య పెంచటానికి సహకరించాలని, మన ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించాలని ఈ ఉపాధ్యాయులు గ్రామస్తులను, ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులను కోరుతున్నారు.



## మానకొండూర్ సి.ఐ సంజీవ్ ను కలిసిన బిజెపి నేతలు...

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ సిఐగా సంజీవ్ ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టగా, బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి, మండల బీజేపీ నేతలు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, మండల నాయకులు మార్కొండ



రమేష్, లక్ష్మణ చారి, గాడిచర్ల భూమయ్య, ఎదులాపురం అశ్విన్ తేజ, ఆరెపల్లి సునంద్ కుమార్, దొంగల శ్రీధర్, కొండ్ర వర ప్రసాద్, వైద వైదిక్ రావు, రజిని కుమార్ రెడ్డి, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన.. సిపిఐ నిరంతర పోరాటం చేస్తుంది..
## సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా నూరు శాతం అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని సిపిఐ ఎప్పుడు నిరంతర ఉద్యమాలు చేస్తుంటుందని జిల్లా సిపిఐ కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలో సిపిఐ జిల్లా పదోవ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, జిల్లా సిపిఐ నాయకులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పంజాల శ్రీనివాస్‌లు పాల్గొని, మొదట ఆశేశంగా తరలివచ్చిన నాయకలు, కార్యకర్తల సమక్షంలో పతాకాన్ని ఎగురవేసారు. ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ సిపిఐ పార్టీ నాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా, ప్రజా సమస్యలపై నిరంత ఉద్యమ పోరాటాలు చేస్తున్నదని, అన్ని వర్గాల ప్రజలు కమ్యూనిస్టులకు అండగా నిలవాలని కోరారు. భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుటకు ప్రజలను చైతన్యవంతులను చేయుటకు సిపిఐ పార్టీ నిరంతరం ప్రజాక్షేత్రంలో కృషి చేస్తుందన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త తమ వంతు కృషి చేయాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ ఆవిర్భావించి వంద సంవత్సరాలు అవుతుందని, దేశంలో, రాష్ట్రంలో మార్క్సిజం, లెనినిజం, సిద్దాంతాలతో సమానసమాజ స్థాపనకే లక్ష్యంగా దోపిడి లేని సమాజం కోసం అంతరాలు లేని వ్యవస్థ కోసం దేశంలోని మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. నాటి నుండి నేటి వరకు కార్మిక, కర్షకుల సమస్యలతో పాటు దేశంలోని సబ్బండ వర్గాల ప్రజల కోసం వారి అభ్యునతి కోసం సిపిఐ పార్టీ పాటుపడుతూ, ప్రజల హక్కుల సాదన కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోడి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పక్కనపెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కేవలం కార్పోరేట్ బహుళజాతి సంస్థలకు, సంపన్న వర్గాలకు అనుకూల నిర్ణయాలు చేస్తూ, దేశ సంపదను కొల్లగొడుతూ, కాలయాపన చేస్తున్నారని సిపిఐ నేత వెంకటస్వామి తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి యువతకు ఉపాది అవకాశాలు లేకుండా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని, తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని వెంకటస్వామి డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వేగవంతంగా అమలు చేసి, పేదలను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి హామీలు అమలుచేయడంలో తత్సారం జరుగుతున్నదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన, పెన్షన్ల పెంపు, రైతుల రుణమాఫీ హామీలను వెంటనే నేరవేర్చాలని లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలు తప్పవని వెంకటస్వామి హెచ్చరించారు. సిపిఐ నేత పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్పోరేట్ విధానాల వల్ల రాష్ట్రంలో పేద విద్యార్థులకు విద్య భారంగా మారిందని, బడుగు జీవులకు వైద్యం శాపంగా మారిందని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేసారు.

**సిపిఐ మండల కార్యదర్శిగా ఐలయ్య..**

జమ్మికుంటలో మంగళవారం జరిగిన సిపిఐ జిల్లా పదోవ మహాసభలో మండల నూతన కమిటీని జిల్లా కార్యదర్శి వెంకటస్వామి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా గజ్జి అయిలయ్య, సహాయ కార్యదర్శిగా గరిగే రాములు, శీలం రాజేందర్‌లతో పాటు 11మంది సభ్యులతో కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ కళ్యాణ్, మహిళా సమైక్య నాయకురాలు శారద, అయిల రాజేందర్, శ్రీరాములు, సిపిఐ కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాలలో సత్తాచాటిన..
## ఇల్లందకుంట కెజిబివి..
## ప్రభుత్వ కళాశాల విద్యార్థులు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను అత్యంత ప్రతిష్టాత్మకంగా పరిగణలోకి తీసుకుని, ప్రణాళిక బద్దంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కస్తుర్బా కళాశాలలు, గురుకుల పాఠశాలలను శక్తివంచన లేకుండా తీర్చిదిద్దడంతో, ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ ఫలితాలు మంగళవారం ప్రకటించడంతో సర్కారు విద్యాసంస్థలు ముందు వరుసలో నిలిచాయి. వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లో ఇల్లందకుంట కస్తుర్బా జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 70శాతం రిజల్ట్స్ రాగా, సెకండ్ ఈయర్‌లో 79.31శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు కావడంతో పాటు ఎంపిహెచ్‌డబ్ల్యూ గ్రూప్ సెకండ్ ఈయర్‌లో కరీంనగర్ జిల్లా టాపర్‌గా ఏ శ్రావణి 922/1000 సాధించి, జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు. హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరం ఎంపిసిలో కె అభిరామ్ 463 సాధించగా, 446 మార్కుల బి శ్రావణి సాదించారు.



బి.పిసిలో 379 మార్కులు జె మాదవి సాదించగా, సిఈసిలో 386 మార్కులతో అర్చన మొదటి స్థానంలో నిలిచారు. ఇంటర్ సెకండ్ ఈయర్ ఎంపిసిలో టి కౌశిక్ 975మార్కులు సాదించగా, అబ్దుల్ బాసిత్ 949 మార్కులు సాధించారు. బి.పిసిలో సాయితేజ 974 మార్కులు సాదించి మొదటి స్థానంలో నిలిచారు. జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల, వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతంలో కంటే ఈ సంవత్సరం అధిక శాతం ఉత్తీర్ణత జరిగినట్లు ప్రిన్సిపల్‌లు తెలిపారు. కెజిబివి పాఠశాలలో ఇల్లందకుంట విద్యార్థులు జిల్లాలో మొదటి వరుసలో నిలవడం సంతోషకరమని కళాశాల ప్రిన్సిపల్ ఈ లావణ్య హర్షం వ్యక్తం చేసారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, పాఠశాల బోదన సిబ్బందిని ప్రిన్సిపల్ లావణ్య అభినందించారు. ఇల్లందకుంట కెజిబివి పాఠశాల జిల్లాలో మొదటి స్థానం సాదించడం పట్ల హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు కెజిబివి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అపర అయోధ్య ఇల్లందకుంట
## రాములోరి హుండీ ఆదాయం..
## 20లక్షల 69వేల 829 రూపాయలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని అపర అయోధ్యగా వాసికెక్కిన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం దేవదాయ శాఖ అధికారులు, ఆలయ పాలకవర్గం, ఆలయ కార్యనిర్వాహణ అధికారి సమక్షంలో భక్తులు అత్యంత భద్రత ఏర్పాట్ల మధ్య ఉదయం నుండి సాయంత్రం వరకు హుండీ లెక్కించారు. శ్రీరామనవమి జాతర బ్రహ్మోత్సవాల హుండి ఆదాయాల లెక్కింపుల అనంతరం 20లక్షల 69వేల 829 రూపాయల ఆదాయం వచ్చింది. అలాగే 12గ్రాములు బంగారం, 305 గ్రాముల వెండితో పాటు 225 యూఎస్ఏ డాలర్లు, 15 బెహరిన్, 1కువేట్ దీనర్, 5చైనిస్ యాన, వెయ్యి జపాన్ యాన, ఇతర దేశాల కరెన్సీలు సైతం భక్తులు చెల్లించుకున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ఆలయ నిర్వాహణ అధికారి కందుల సుధాకర్ వెల్లడించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రాములోరి ఆలయ ఆదాయం పెరిగిందని, అప్పటికంటే 2లక్షల 94వేల 257 రూపాయలు ఎక్కువ ఆదాయం సమకూరినట్లు దేవదాయ శాఖ పరిశీలకులు సత్యనారయణ, కార్య నిర్వాహణ అధికారి సుధాకర్, చైర్మన్ రామారావులు వెల్లడించారు. హుండీ లెక్కింపులో రేనోవేషన్ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, వాలంటీర్లు, జమ్మికుంట శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొనగా, ఇల్లందకుంట పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లు నిర్వహించారు.



# హుజూరాబాద్ వార్త



# సప్తగిరి హాస్పిటల్ మూసివేసాం..
## సప్తగిరి దంత వైద్యశాల మాత్రమే నడుస్తుంది..
## డాక్టర్ రామకృష్ణ

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

గత కొన్ని రోజులుగా రాష్ట్ర మెడికల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్యశాఖ అధికారుల సూచనల మేరకు సప్తగిరి హాస్పిటల్‌ను మూసివేసామని, నిబంధనలకు లోబడి సప్తగిరి దంతవైద్యశాల ప్రభుత్వ



రిజిస్ట్రేషన్, ప్రభుత్వ గుర్తింపు వేరుగా గుర్తింపు పొంది ఉందని, దీని గుర్తింపు రద్దు కాలేదని, నిబంధనలకు లోబడి దంతవైద్యశాలను యధావిధిగా పేషంట్ల సౌకర్యార్థం నడుపుతున్నామని దంతవైద్యశాల డాక్టర్ జి రామకృష్ణ ప్రభాతవార్తకు తెలిపారు. తన తండ్రి డాక్టర్ లక్ష్మినారయణ ఇచ్చిన ఆస్తిలో భాగంగా సప్తగిరి దంతవైద్యశాలను సపరేట్‌గా నిర్మించుకోవడం జరిగిందని, ఆ కొంత భాగంలోనే హాస్పిటల్ కొనసాగుతుందన్నారు. ఇటీవల పత్రికలలో సప్తగిరి హాస్పిటల్‌తో పాటు దంతవైద్యశాల పర్మిషన్ రద్దు చేయబడిందనే వార్తలు వచ్చాయని అన్నారు. కేవలం సప్తగిరి హాస్పిటల్ మాత్రమే పర్మిషన్ రద్దు చేయబడిందని డాక్టర్ రామకృష్ణ అన్నారు. సప్తగిరి హాస్పిటల్‌కు, సప్తగిరి దంతవైద్యశాలకు చాలా కాలంగా ఎటువంటి సంబంధంలేదని రామకృష్ణ తెలిపారు. 2012నుండి సప్తగిరి దంతవైద్యశాల సపరేట్‌గా ప్రభుత్వం నుండి రిజిస్ట్రేషన్, పర్మిషన్ తీసుకుందని డాక్టర్ రామకృష్ణ వెల్లడించారు.

# ఇంటర్‌లో.. జమ్మికుంట విద్యార్థినీ
## లాస్యకు స్టేట్ నాల్గోవ ర్యాంకు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



మద్యతరగతి కుటుంబంలో పుట్టి, పదోవ తరగతి వరకు జమ్మికుంటలోనే విద్యాభ్యాసం చేసిన ఆకినపల్లి లాస్యకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సరంలో బి.పిసిలో 435 మార్కులు సాదించి, స్టేట్ నాల్గోవ ర్యాంకుతో లాస్య రాష్ట్ర స్థాయిలో మెరిసారు. చిన్ననాటి నుండి విద్యపట్ల మక్కువతో ఇష్టపడి చదివిన లాస్య 10వ తరగతిలో వచ్చిన మార్కులకు గాను, హైద్రాబాద్‌లోని నారయణ కాలెజి యజమాన్యం లాస్యను చేయుతనిచ్చి, ప్రణాళిక బద్దంగా చదివిస్తున్నారు. తండ్రి ఆకినపల్లి మురళిదర్ చిరువ్యాపారి అయినప్పటికి ఇద్దరు ఆడపిల్లలను శ్రద్దగా చదివిస్తున్నారు. లాస్య మొదటి సంవత్సరంలో ర్యాంకు సాదించడం పట్ల జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం, ఆవోపా సంఘం పెద్దలు, పట్టణ ప్రముఖులు లాస్యను అభినందించారు.

# 217 పశువులకు గాలి కుంటు వ్యాధి
## నివారణ టీకాలు...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం కొండపాక గ్రామంలో మంగళవారం 217 పశువులకు పశు వైద్యాధికారి దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గాలి కుంటు వ్యాధి నివారణ వేశారు. ఈ కార్యక్రమం లో జెవివో స్వప్న, ఓఎస్ కరుణాకర్ తో పాటు గోపాల మిత్రలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పత్తిపాక ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రభుత్వ చీఫ్ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలు కనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు లేకుండా ప్రతి రైతు ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని తెలిపారు.సన్నరకం వరికి క్వింటాల్ కు 500/ రూపాయల బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో రైతులకు అందిస్తున్నామని తెలిపారు.గత 15 నెల క్రితం అధికారుల పర్యవేక్షణ ఉండేది కాదన్నారు.రైతులకు మ్యాచరు వచ్చే విధంగా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలన్నారు.సెంటర్ల పై అధికారుల పర్యవేక్షణ జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గని సంచులు,మిల్లర్ల తిప్పలు తప్పయని అన్నారు.కలెక్టర్ కు ప్రత్యేకంగా చొరవ చూపాలని తెలిపామని చెప్పారు.ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పత్తిపాక సహకార సంఘం చైర్మన్ నోముల వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ పసునూటి శ్రీనివాస్,ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రుప్ల నాయక్,వైస్ చైర్మన్, ఎంపీఓ అనిల్ రెడ్డి,ఏఈఓ శ్రీవాణి, ధర్మారం,జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,బొజ్జ శ్రీనివాస్,దండే వెంకటేశం,కొమ్మ రాజేశం,పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి,గోస్కుల రాజేంద్రప్రసాద్, మల్లేశం, డైరెక్టర్లు జంగం సతీష్, రాజమల్లు,చంద్రయ్య, రవీందర్ రెడ్డి,రాజు,రాజేశం,అశోక్, సీఈవో బుచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, హమాలీలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## క్రిసెంట్ పాఠశాలల వార్షికోత్సవ వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:




మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో ఉన్న క్రి సెంట్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మాజీ ఎంపీపీ నూ నేటి సంపత్ కుమార్ క్రి సెంట్ ఉన్నత పాఠశాలల చైర్మన్ సయ్యద్లా అయాజ్ సీఈవో సయ్యద్ తహబిలాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అవసరాన్ని బట్టి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని దాని వలలో పడి జీవితాలను నాశనం చేసుకోరాదని అన్నారు. అంతే కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఏమి చేస్తున్నారో ఎలాంటి అలవాట్లు కలిగి ఉన్నారో వారి నడవడికను పర్యవేక్షి ంచాలని పనుల ల్లో పడి పిల్లల జాగ్రత్తల పట్ల జాగ్రత్తగా ఉండరాదని వారు సూచించారు. వేసవి సెలవులలో పిల్లలని ఎండలో బయటకు పంపవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు రక రకాల ప్రదర్శన లు ప్రదర్శించారు వారు చేసిన నృత్యాలు చూపరులను ఆకర్షించాయి సీఈఓ తహబిలాలు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి డిజిటల్ విద్యావ్యవస్థను ప్రవేశపెడుతున్నామని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో సంగీత మహేందర్ కర్ణాకర్ రావు ఎండి ఇబ్రహీం ప్రిన్సిపల్ నసీర్ వైస్ ప్రిన్సిపల్ జాఫర్ జనరల్ ఇన్చార్జ్ ఫర్జానా ఉపాధ్యాయులు బైరి రాజా వీరు నాజిమ్, ఆలీ కృష్ణారెడ్డి షరీఫ్ పద్మజ పర్జన శ్రీలేఖ మమత అపర్ణ తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం కృషి

### ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ టిటిఎస్‌లోని కాకతీయ కన్వెన్షన్ హాల్‌లో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం, తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్మికుల అవసరాలను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, సదరు కార్మికుల సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్మికులకు నూతన దుస్తులు అందిస్తూ, వారి ఆరోగ్యం, రక్షణ, భద్రత పట్ల మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిష్టాత్మకంగా పని చేస్తోందని అన్నారు. కార్మికులకు మరిన్ని సౌకర్యాలు, భద్రతా పరికరాల కల్పనపై త్వరలోనే మరో సమావేశం నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీతోపాటు ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీవాణి విద్యార్థుల ప్రతిభ



సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ వాణి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో శ్రీవాణి కళాశాల విద్యార్థులు టాప్ మార్కులు సాధించి రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారు.ద్వితీయ ఇంటర్ ఎంపీసీలో 988 నేహా వర్మ రామునిపల్లి, 982 అక్షయ శాస్త్రి నగర్ 978 శివకుమార్ రేగడి మద్దికుంట, ద్వితీయ బైపీసీలో 975 నజ్మీన్ సుల్తానాబాద్, 963 నిదా కణం, 963 శ్రీజ , ద్వితీయ సిఈసి లో 972 సమీరా, ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 460 మనుజా సుల్తానాబాద్, 451 అక్షి త వేగురుపల్లి, 450 అభినయ కందునూరిపల్లి, ఫస్ట్ ఇయర్ బైపిసి లో 431 అక్షయ ఉప్పరపల్లె, 429 ప్రతిక్ష సుల్తానాబాద్, ఫస్ట్ ఇయర్ సీఈసీ లో 459 ఆర్తి దేవి కనుకుల, అత్యుత్తమ మార్కులు సాధించారు. విద్యార్థులకు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్సు లు బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జూలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు

జూలపల్లి,ప్రభాతవార్త:





జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి 2025 సం లో జరిగిన ఇంటర్ వార్షిక పరీక్షలలో ద్వితీయ సంవత్సరంలో 103 మంది విద్యార్థులు హాజరవ్వగా 81మంది పాసై 78.6!! ఉత్తీర్ణత సాధించారు.అలాగే ప్రథమ సంవత్సరంలో 147 గాను 61 మంది విద్యార్థుల పాసై 41.49!! ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ టి.విశ్వప్రసాద్ తెలిపారు.ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ లో గంగిపెల్లి రవళి 962/1000, బైపీసీ లో కూసి అక్షయ 931/1000, సిఇసి లో పి.మల్లీశ్వరి 919/1000 మార్కులు సాధించారు.ప్రథమ సంవత్సరంలో బైపిసి లో శేరి తేజస్విని 424/440, ఎ.హరిప్రియ 413/440, జి.రేఖ 412/440, ఎంపీసీ లో మెరుగు సుష్మా 421/470 మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ టి.విశ్వప్రసాద్,అధ్యాపకులు అభినందించారు.

# ఘనంగా రష్యా విప్లవ రథ సారథి లెనిన్ 155వ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సిపిఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు, రష్యా విప్లవ నేత విఐ లెనిన్ 155వ జయంతిని గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ పార్టీ జెండాను జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ ముందుగా విష్కరించారు. అనంతరం లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ మాట్లాడారు. రష్యా విప్లవాన్ని ఆదర్శంగా తీసుకొని భారతదేశంలో అనేక విప్లవాలు వెల్లి వెత్తాయని, నాటి నుంచి నేటి వరకు అనేక ఆందోళన కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు విముక్తి కలిగే మార్గం చూపించిన ఎర్రజెండా నాయకత్వంలో అనేక లక్షల ఎకరాలు భూములు ఆదివాసులకు అందించిందని, దున్నేవాడికే భూమి నినాదంతో వ్యవసాయంకు విప్లవాన్ని విరుచుగా చేసుకొని అనేక పోరాటాలు నిర్వహించామని, ఆ వెలుగులోనే సిపిఐ (ఎంఎల్) ప్రయాణిస్తుందని, మార్క్సిస్టు మావో ఉపాధ్యాయులు లెనిన్ పోరాట స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బి.అశోక్, చిలుక శంకర్, ఐ.రాజేశం, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, కొండ్ర మొగిలి, ఎడ్ల రవికుమార్, సమ్మెట తిరుపతి, పెరుక వెంకటస్వామి, రమేష్, సదయ్య, దుర్గం పోచయ్య, నారాయణ, ప్రవీణ్, ప్రేమ్ కుమార్, లక్షి ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జాఫర్ ఖాన్ పేట గ్రామంలో ముందస్తు బడిబాట

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త :

మండలంలోని జాఫర్ గాని పేట గ్రామంలో ముందస్తుగా బడిబాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించామని మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాలు పూర్తి అయిన పెరక నరసయ్య కుమారుడైన పెరకసాత్విక్ అడ్మిషన్ ఫామ్ ఇచ్చామన్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల మౌలిక వసతులు కల్పిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతమైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారు అని ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మండలంలోని కొన్ని పాఠశాలలో విద్యాబోధన చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారుఈ కార్యక్రమంలో జాఫర్ ఖాన్ పేట ప్రాథమికొన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు ఉపాధ్యాయులు స్థానిక ప్రజా ప్రతినిధులు పుర ప్రముఖులు ఉన్నారు



## అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇసిసిఇ డే వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 13వ డివిజన్ విఠల్ నగర్‌లో ఉన్న 5 అంగన్‌వాడీ కేంద్రాలు మంగళవారం ఇసిసిఇ డే, అన్యూవల్ డే వేడుకలను నిర్వహించాయి. అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారంతోపాటు సిలబస్ ప్రకారం చదువు నేర్పించడం ముఖ్య ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అసిస్మెంట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మినహాజ్ నౌషిన్, కొంకటి పద్మ, ఈసంపల్లి స్వరూప, బూర్ల హేమలత, ఆయాలు లక్షి ్మ, సుజాత, పద్మ, సఫియా తదితరులున్నారు.

# పిల్లలు...జర వేసవి సెలవుల్లో జాగ్రత్త...

**తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి**
**విజ్ఞానం పెంచే పుస్తకాలు పఠించాలి**
**ఎస్సై మామిడాల సురేందర్**



**చొప్పదండి ప్రభాతవార్త,** విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులను పకటించిన నేపథ్యంలో పిల్లలు జరజాగ్రత్తగా ఉండాలని పిల్లలపై తల్లి దండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ఎస్సై మామిడాల సురేందర్ సూచించారు ఈ మేరకు ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు వేసవి సెలవుల్లో విద్యార్థులు సరదాగా గడపాలని కోరు కోవడం సహజమేనని అన్నారు కానీ సరదాలో అపస్రుతులు దొరలకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు తల్లిదండ్రులు వేసవి సెలవుల్లో తమ పిల్లలపై పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది విద్యార్థులు ఈత నేర్చుకోవడానికి చెరువుల వెంట బావుల వెంట వెళ్తారని అలాంటి సమయంలో తల్లిదండ్రులు గాని ఇతర పెద్దలు గాని తప్పకుండా వెంబడి ఉంటేనే పిల్లలు ఈతకు వెళ్లాలని సూచించారు. వేసవికాలం వచ్చిందంటే పిల్లలు క్రికెట్ లాంటి ఆటలు ఆడడం సహజమేనన్నారు నేడున్న వాతావరణ పరిస్థితులలో ఎండలు బాగున్నాయని ఎండలలో ఆటలాడితే వడదెబ్బ సోకి మృత్యువాత పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు సాధ్యనంత వరకు ఉదయం సాయంత్రం వేళల్లో ఆటలు ఆడు కోవాలని సూచించారు విద్యార్థులు ప్రధానంగా వేసవి సెలవుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేలా పలు పుస్తకాలను చదివితే భావి జీవితానికి బాటలు వేస్తాయని సూచించారు. సహజంగా సెలవుల్లో అమ్మమ్మ తాతయ్య మేనమామల ఇళ్లల్లోకి వెళ్తూ ఉంటారని ప్రయాణాలు చేసేటప్పుడు కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు 18 సంవత్సరాల నిండిన వారే వాహనాలను నడపాలని అన్నారు వారు తప్పనిసరిగాడ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని కోరారు ప్రత్యేక సమ్మర్ కోచింగ్లు కూడా వెళితే బాగుంటుందని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు అపశృతులు దొరలకుండా తల్లిదండ్రులే బాధ్యత వహించాలని సూచించారు వేసవి సెలవుల్లో పలువురు స్నేహితుల తో తిరగడం వల్ల కొందరు చెడు వ్యసనాలకు బానిస అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అలాంటి వాటిని నిరోధించేందుకు తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని కోరారు వేసవి సెలవుల్లో పిల్లలంతా సరదా సరదాగా గడపాలని కోరారు




## రాగం పేటలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో పశువైద్యాధికారి సడిగే రామకృష్ణ ఆధ్వర్యంలో ఆవులు, గేదెలు, దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ కొరకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పశు పోషకులకు పశువుల వ్యాధులపై పలు సూచనలు చేశారు. 108 పశువులకు ఈ శిబిరంలో టీకాలు వేసినట్లు డాక్టర్ రామకృష్ణ తెలియజేశారు. కార్య క్రమంలో పశు వైద్య సిబ్బంది లక్ష్మీ ్మ, గోపాల మిత్ర శ్రీనివాస్,పశుమిత్ర స్వప్న ,నవీన్ పశువులకు చికిత్స అందజేశారు. కార్యక్రమంలో చొప్పదండి ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రైతులు మామిడి కనకయ్య, గోపు జనార్ధన్ రెడ్డి,బసరవేణి రాజయ్య, గంగయ్య తదితరులు పాల్గొని తమ పశువులకు టీకాలు వేయించారు.

## నరేంద్ర లో ఇంగ్లీష్ బాషా దినోత్సవం వేడుకలు

గంగాధర.. ప్రభాత వార్త



విద్యార్థులు ఆంగ్లం సులభంగా నేర్చుకోవాలంటే ఆక్టివిటీస్ తో కూడిన విద్యాబోధన అవసరమని పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం అన్నారు. నరేంద్ర విద్యాలయం లక్ష్మీ ్మ దేవి పల్లి పాఠశాలలో మంగళవారం ఇంగ్లీష్ డే వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల చార్టు ల న తయారుచేసి స్టేజిపై తోటి విద్యార్థులకు వివరించారు ఆంగ్ల రచయిత విలియం షేక్స్ పియర్ జన్మదినం సందర్భంగా వేడుకలు జరిపారు. విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో పతిభ ప్రదర్శించారు. లో కాస్ట్ నో కాస్ట్ పరికరాలతో ఆంగ్ల అక్షరాలు రాసి ప్రదర్శించారు. పరికరాలు తయారు చేసే ప్రదర్శించారు. సంభాషణలతో, స్కిట్,స్టేజ్ పై ప్రదర్శించారు. చార్టులపై వివిధ రకాల బొమ్మలు వేసి వాటిని స్టేజిపై ఆంగ్లంలో వివరించారు. ఉపాధ్యాయులతో సంభాషించారు. విద్యార్థుల చూపించిన సృజనత్మాకతను పాఠశాల కారాస్పాండెంట్ గుజ్జుల గోపాల్ రెడ్డి, ,అధ్యాపక బృందం, తల్లితండ్రులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## ఇటుక బట్టి కార్మికుల పిల్లలకు ప్లేట్ల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



మండలంలోని ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లల కు లైన్స్ క్లబ్ స్టీల్ ప్లేట్స్ గ్లాసెస్ వాటర్ బాటిల్స్ ను అందజేశారు. ఇటుక బట్టీలలో పనిచేయు చిన్నపిల్లలు పాఠశాలలకు దూరంగా ఉంటూ విద్యకు దూరంగా ఉంటున్నారని అలా కాకుండా మిగతా పిల్లల వలెవిద్యాభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచనలకు అనుగుణంగా గుమ్లాపూర్ బాల కార్మికుల పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు రత్నం స్కూల్ కరీంనగర్ కరస్పాండెంట్ లయన్ సంతోష్ కుమార్ వీటిని పిల్లలకు అందజేశారు. కలెక్టర్ సూచనల మేరకు జిల్లా విద్యాశాఖ ఒరిస్సా నుంచి ఒడియా భాషకు సంబంధించిన పుస్తకాలను తెప్పించి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షి త్ వారి ఉదార స్వభావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ గారు, సి అర్ పి లు వీరేశం సురేందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీల లో కార్మికుల పిల్లలకు వ్యాక్సినేషన్

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం రాజారం లో మిషన్ ధనస్సు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇటుక బట్టిలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ప్రత్యేవ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా పోతారం ఏఎన్ఎం శైలజ రాణి ఆధ్వర్యంలో ఇటుక బటీలను సందర్శించి ఐదేళ్ల లోపు చిన్నారులకు ప్రత్యేకమైన టీకాను అందించారు, ఈ సందర్భంగా ఇటుక బటిల్లో పనిచేస్తున్న కార్మికులు మండుతున్న వేసవిలో వడదెబ్బ తగల కుండా తగు జాగ్రత్తలు తీసుకొని పనులు నిర్వహించాలని సూచిం చారు, మను దున్న ఎండల నుండి ఇబ్బంది కలగకుండా అత్యవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా పంపిణీ చేశారు, కార్యక్రమంలో పోతారం పల్లె దావకాన వైద్యులు ప్రకాష్ సూపర్వైజర్ ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ లక్ష్మణ్ కుమార్

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో మంగళవారం!!ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పత్తిపాక ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రభుత్వ చీఫ్ విప్ అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలు కనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలని,కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు లేకుండా ప్రతి రైతు ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని తెలిపారు.సన్నరకం వరికి క్వింటాల్ కు 500/ రూపాయల బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో రైతులకు అందిస్తున్నామని తెలిపారు.గత 15 నెల క్రితం అధికారుల పర్యవేక్షణ ఉండేది కాదన్నారు.రైతులకు మ్యాచరు వచ్చే విధంగా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలన్నారు.సెంటర్ల పై అధికారుల పర్యవేక్షణ జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గని సంచులు,మిల్లర్ల తిప్పలు తప్పయని అన్నారు.కలెక్టర్ కు ప్రత్యేకంగా చొరవ చూపాలని తెలిపామని చెప్పారు.ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పత్తిపాక సహకార సంఘం చైర్మన్ నోముల వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ పసునూటి శ్రీనివాస్, ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రుప్ల నాయక్,వైస్ చైర్మన్, ఎంపీఓ అనిల్ రెడ్డి,ఏఈఓ శ్రీవాణి, ధర్మారం,జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,బొజ్జ శ్రీనివాస్,దండే వెంకటేశం,కొమ్మ రాజేశం, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి,గోస్కుల రాజేంద్రప్రసాద్, మల్లేశం,డైరెక్టర్లు జంగం సతీష్,రాజమల్లు, చంద్రయ్య,రవీందర్ రెడ్డి,రాజు,రాజేశం,అశోక్, సీఈవో బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాల హాల్ టికెట్లు విడుదల

**ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్**



**చొప్పదండి ప్రభాతవార్త,** తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లను విద్యాశాఖ విడుదల చేశారని మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ తెలిపారు ఈనెల 27న ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆరవ తరగతి లో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు ఉంటుందని తెలిపారు ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష రెండు గంటల నుండి 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వెబ్సైట్లో హాల్ టికెట్లను పొందాలని సూచించారు ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు

## ఎఐటియుసి కృషితోనే మెరిట్ స్కాలర్ షిప్ సర్క్యులర్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**సింగరేణిలో ఎఐటియుసి కృషితో యాజమాన్యం మెరిట్ స్కాలర్ షిప్ సర్క్యులర్ జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణిలో కార్మికుల పిల్లలకు గతంలో 2000 ర్యాంక్ వచ్చి, ప్రభుత్వ కాలేజ్‌లో సీట్ వస్తే 10,000 రూపాయల స్కాలర్షిప్ వచ్చేదని, సంవత్సరానికి 57 మందికి గాను 6 నుంచి 8 మందికి మాత్రమే వచ్చేదని, దీని వల్ల చాలా మంది అర్హులైన కార్మికుల పిల్లలకు నష్టం జరుగుతుందని యాజమాన్యం దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జాతీయ స్థాయిలో పరీక్షలు ఉంటున్నాయని, కాబట్టి ఎక్కువ మందికి రావట్లేదని, దీనిపై గుర్తింపు సంఘం ఎఐటియుసి యూనియన్ 2024 నవంబర్ 28న కొత్తగూడెంలో డైరెక్టర్ పా స్థాయి సమావేశంలో మాట్లాడి 2000 ర్యాంక్‌కు బదులుగా 8000 ర్యాంక్ వరకు వచ్చిన వారికి 10వేల రూపాయల నుండి 16వేల పారితోషికం ఇవ్వడానికి యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దీనిపై యాజమాన్యం సర్క్యులర్ కూడా జారీ చేసిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- బిజెపి వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని**

కొనరావుపేట, ప్రభాతవార్త.



అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిజెపి వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని వికాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామంలో కురిసిన వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను మంగళవారం ఆయన పరిశీలించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వం సహాయ, సహకారాలు అందించాలని అన్నారు. ఫసల్ బీమా పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రైతుకు వచ్చే ప్రయోజనాలు అన్ని చేరేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని అన్నారు. అదేవిధంగా పంట బీమా పంట పండించిన ప్రతి రైతుకు అందాలని, కల్లాల్లో ఉన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ, గొట్టె రామచంద్రం, మోత్కు మోహన్, నాగరాజు, పల్లం అన్నపూర్ణ, బిజెవైఎం అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కాసాల మల్లేశం, దుర్గం దిలీప్, గొట్టే ఎల్లం, అవురం తిరుపతి, వికాస్, జిన్న అనిల్, పిల్లి వెంకటి, దేశెట్టి చంద్రం, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ తదితరులున్నారు.

# నష్టపోయిన రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు - వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

అకాల వడగళ్ల వానకు నష్టపోయిన రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కొనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామంలో సోమవారం కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బ తిన్న పంట పొలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. వడగళ్ల వర్షంతో ఎగ్లాస్‌పూర్ గ్రామంలో సుమారు 150 ఎకరాలు, కొనరావుపేటలో 40 ఎకరాలలో, మండలంలో సుమారు 260 ఎకరాల వరకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. రైతులకు జరిగిన నష్టాన్ని తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసి నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, వడగళ్ల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలిపారని, నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు కృషి చేస్తామని తెలిపారని, గత ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా మోసం చేసిందని అన్నారు. ఆయన వెంట తహశీల్దార్ వరలక్ష్మి, ఎంపిడిఓ శంకర్ రెడ్డి, డిప్యూటీ తహశల్దార్ ఏలువాక ప్రవీణ్ కుమార్, ఎడిఎ రామారావు,



మండల వ్యవసాయాధికారి సందీప్, ఏఈఓలు సహజ, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఫాషా, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్, డైరెక్టర్లు నాయిని ప్రభాకర్ రెడ్డి, అజీం పాషా, బాషెట్టి నాగరాజు, మందాల లింబయ్య, నాయకులు నరసింహా చారి, పసుల పోచయ్య, బోయిన దేవరాజు తదితరులున్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

కొనరావుపేట, ప్రభాతవార్త.




కొనరావుపేట మండలంలోని మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయ విజ్ఞాన నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి కం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైశ్వాల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. క్రమశిక్షణ ఉన్నత స్థాయికి ఎదగడానికి సోపానమని, విద్యార్థినీ, విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస రావు, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, లోక్ అదాలత్ మెంబర్ చింతోజు భాస్కర్, ఆడేపు వేణు, కాలేజీ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవాలు

చందుర్తి , ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్, వార్షికోత్సవ కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఏక్ బారత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు హర్యానా రాష్ట్రానికి సంబంధించి సాంప్రదాయ దుస్తులను, వంటకాలను , భాషను,స సంస్కృతిని తల్లిదండ్రులకు పరిచయం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం కృష్ణారెడ్డి, సునీతరాణి , ప్రాథమిక పాఠశాల ఏ ఏపీ సి చైర్మన్లు శ్యామల, గోదావరి, ఉపాధ్యాయులు వంగ తిరుపతి, గుండి శ్రీలత, సంఘవి ,గీత, పల్లవి నరేందర్, లక్ష్మీ ్మనారాయణ,కృష్ణ చైతన్య, చైతన్య గౌడ్ కవిత ,సుస్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ దినోత్సవం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బండలింగాపూర్, చౌలమద్ది గ్రామాల్లో అంగన్వాడీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే,సిబిఈ ఈవెంట్స్ మంగళవారం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా తల్లులకు,పిల్లల అభివృద్ధి కార్డ్స్ ఇచ్చి వివరించడం జరిగింది.అలాగే 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లల బరువులు,ఎత్తులు తీసి తల్లులకు వివరించడం జరిగింది.స్థానికంగా దొరికే కూరగాయలు,పండ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలు విరివిగా తీసుకోవాలని సూచించారు.పెరటి తోటల ప్రాముఖ్యతను,పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత హ్యాండ్ వాష్ శానిటేషన్ గురించి ప్రత్యేకమైనటువంటి సలహాలు,సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దీప,గంగమని,భాగ్యలక్ష్మి ్ర ,వెన్నెల,ఏఎన్ఎం అనీలా,ఆశకార్యకర్త వాణి, మహిళలు,కిషోర బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుడమిని కాపాడుదాం

చందుర్తి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

చందుర్తి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాల, సనుగుల జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా విద్యార్థులు "ఐ సేవ్ మై ఎర్త్" అనే నినాదంతో పోస్టర్స్ తయారుచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జలంధర్ రెడ్డి, సత్యనారాయణ మాట్లాడుతూ..సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. కానీ మానవ అనాలోచిత చర్యల ఫలితంగా భూమి, భూమిపైన గల సహజ వనరులకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. ముఖ్యంగా అడవుల నరికివేత, ప్లాస్టిక్ వినియోగం, ఘనవ్యర్థాల విడుదల, వ్యవసాయంలో విచ్చలవిడిగా రసాయన ఎరువుల వాడకం వలన భూమి కాలుష్యం పెరిగిపోతుందన్నారు.అనంతరం విద్యార్థులు భూమి ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత , కర్ర శ్రీధర్, బానోతు రాజు, సంపతి రమేష్, ప్రణవి, లాస్య, సనుగుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## చందుర్తిలో రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

చందుర్తి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో మల్యాల, కట్ట లింగంపేట, కొత్తపేట గ్రామానికి చెందిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు, మల్యాల గ్రామంలో 206 మంది దరఖాస్తు చేసుకోగా 160 మంది హాజరయ్యారు, కట్ట లింగంపేటలో 32 మంది దరఖాస్తు చేసుకోగా 24 మంది హాజరయ్యారు, కొత్తపేటలో ఆరుగురు దరఖాస్తు చేసుకోగా ఆరుగురు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు, ఈ గ్రామాలకు చెందిన వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు, వివిధ పథకాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఆ పథకానికి సంబంధించి నైపుణ్యం పై ఇంటర్వ్యూ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో ప్రదీప్, రుద్రంగి,మల్యాల యూనియన్ బ్యాంక్ అధికారులు, ఐకేపీ ఏపీఎం రజిత, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

చందుర్తి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా ఆదేశించారు. చందుర్తి మండలంలోని మల్యాల,లింగంపేట గ్రామాల్లోని ఐకెపి ఆధ్వర్యంలో సనుగుల ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తేమ శాతం ఉన్న ధాన్యం తూకం వేయడంలో జాప్యం చేయవద్దని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం తరలింపులో వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి,ఐకెపి ఏపీఎం రజిత ఉన్నారు.

## కంటి పరీక్షలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో పిల్లలకు మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పత్తిపాక శ్రీనివాస్, నల్ల కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్ గొట్టే అరుణ తదితరులున్నారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు.

## అఖండ కలష పూజ

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలోని మర్తన్నపేట గ్రామంలో భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గాయత్రి పరివార్ హరిద్వార్ ఆధ్వర్యంలో అఖండ కలష పూజ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళా మూర్తులందరి చేతుల మీదుగా గాయత్రి మహా యజ్ఞ పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం**

రామగిరి ప్రభాతవార్త:



నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , రామగిరి తహసిల్దార్ సుమన్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# కాంగ్రెస్ పార్టీ నిజాయితీకి కట్టుబడి ఉంది

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ నీతి నిజాయితీ కట్టుబడి ఉన్నదను మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజై బాపు..జై భీమ్ జై సంవిధాన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణంలో మాజీ మంత్రివర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ నగర్ నుంచి మంచినీళ్ల బావి వరకు రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పాదయాత్రలో వందలాది మంది పాల్గొని, రాజ్యాంగ పరిరక్షణ చేపడుతామని నినదించారు. బాపు..జై భీమ్ జై సంవిధాన కార్యక్రమం ఇంచార్జి దినేశ్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ బద్ధంగా నీతి ,నిజాయితీ గా అధికారం పొందితో తేనే నిజమైన అధికారం.రాజీవ్ గాంధీ రాజ్యాంగాన్ని ప్రజల తీర్పును గౌరవించి, కూర్చున్నారని గుర్తు చేశారు అధికారం ప్రధానం కాదు..రాజ్యాంగ నిబంధనలు, నీతి నిజాయితీ ప్రధానం..కాంగ్రెస్ పార్టీ నీతి నిజాయితీ కట్టుబడి ఉంది.రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత. అభివృద్ధి నిరంతరం కొనసాగే ప్రక్రియ..ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యలను విద్యకు హబ్ చేశామన్నారు. గంగ పుత్రుల ఉపాధి కోసం చేపల మార్కెట్ ఏర్పాటు చేసిన.. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ భూములు కేటాయింపజేసి, అభివృద్ధి చేసిన.నిరుపేద వర్గాలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం.ఉచిత విద్యుత్ సౌకర్యం..ఉచిత రవాణా సౌకర్యం.. 500 లకే సిలిండర్రాహుల్ గాంధీ ఆలోచన విధానం అమలు. చేయాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందన్న గారు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త మోహన్ గారు పీసీసీ కార్యదర్శి బండ శంకర్ గారు జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి గారు మాజీ కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్ రావు గారు మాజీ కౌన్సిలర్ నక్క జీవన్ గారు గిరిధర్ గారు గుంటి జగదీష్ గారు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిప్పరి అనిత గారు మాజీ కౌన్సిలర్స్ అనుమల్ల జయశ్రీ రఘు గారు రేణుక మొగిలి గారు పద్మ సింగరావు గారు బడుగు పద్మ రాజేందర్ గారు గుగ్గిళ్ల హరీష్ గారు కమల్ బాయ్ మైనార్టీ నాయకులు బారి బాయ్ నీలం పెద్దలు గారు మాజీ కౌన్సిలర్ గోపాల్ గంగారాం యాదవ సంఘం పెద్దలు. రాజం. కొమరయ్య. రెడ్డి. వడ్డెర సంఘం హనుమంతు , గంగాధర్. విజయ్.. గిరిధర్, దివాకర్,చంద్రయ్య. తిరుపతి.అనిల్ శివ మధు కాంగ్రెస్ నాయకులు గాజుల రాజేందర్ పులి రాము రఘువీర్ గౌడ్, గుండ మధు, ద్యావర శ్రీనివాస్, జిల్లా గంగాధర్, నాగేంద్ర, యువజన కాంగ్రెస్ నాయకులు వినూత్న రెడ్డి బీరం రాజేష్, స్వామిరెడ్డి, పరిక్షిత్ రెడ్డి, ప్రదీప్, కొంద్ర రాజేష్, మధు, మానపురి మహేష్, వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు...

---

# విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కొడిమ్యాల ఎస్ఐ సందీప్**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామానికి చెందిన చిన్నవేని నర్సవ్వ అనే వ్యక్తి రాత్రివేళ ఆరుబయట నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు తన మెడలోనుండి బంగారు గొలుసును సోమవారం రాత్రి తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని నమిలకొండ గ్రామంలో పీర్ల మసీదులో కూడా గుర్తుతెలియని వ్యక్తులు తాలాన్ని పగలగొట్టి వెండి వస్తువులను దొంగిలించినట్లు ఇట్టి దొంగతనాలపై కొడిమ్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. మండలంలో పలుచోట్ల దొంగతనాలు జరగడంతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు. ఎవరైనా సెలవుల నిమిత్తం వేరే ప్రదేశాలకు వెళ్లినప్పుడు తమ విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలని అదేవిధంగా గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా కనిపించినట్లయితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఎస్సై సందీప్ అన్నారు.



---

# ఘనంగా ఎల్లమ్మ బోనాలు

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని గంగారం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు మంగళవారం తల్లికి డబ్బు చప్పుల మంగళ వాయిద్యాలతో మహిళలు బోనాలు ఎత్తుకొని ఎల్లమ్మ తల్లికి సమర్పించారు తమ పిల్లాపాపలను చల్లగా చూడాలని ఎల్లమ్మ తల్లిని కోరారు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి బోనం ఎత్తుకొని ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారుఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ కొనకటి మల్లారెడ్డి గౌడ కుల సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు మేడి అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు పెరుమండ్ల కనకయ్య, తాళ్ల పెల్లి శ్రీనివాస్, మేడి తిరుపతి, మేడి శ్రీనివాస్, ఏరుకొండ శ్రీనివాస్, మేడి రాయ మల్లు, మేడి సతీష్, గర్వందుల భూమయ్య, పాలకుర్తి పరశురాములుగౌడ్, వీరగోని రమేష్ గౌడ్, కొక్కిస దేవేందర్ గౌడ్, మేడి రాజయ్య, ముంజాల శ్రీనివాస్, మేడి దేవేందర్, పూజారులు ఏరుకుండా సమ్మయ్య ఏరుకొండ కొమురయ్య, గౌడ కులస్తులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



---




# రాజీవ్ యువ వికాసానికి అభ్యర్థుల ఎంపికకు 26 నుంచి ఇంటర్వ్యూలు

మంథని ప్రభాతవార్త:



రాజీవ్ యువ వికాసం పథకానికి సంబందించి అర్హులను ఎంపిక చేయడానికి ధరఖాస్తు దారులకు ఈ నెల 26 నుండి 29 వరకు 3 రోజులు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్ తెలిపారు. మంథని మున్సిపాలిటి కార్యాలయంలో ఆయా బ్యాంకు శాఖల అధికారులు నిర్వహించే ఇంటర్వ్యూలకు ధరఖాస్తుదారులు తాము ధరఖాస్తులో సూచించిన బ్యాంకుల వారీగా దిగువ చూపబడిన షెడ్యూలు ప్రకారం హాజరు కావాలని కోరారు.ఇంటర్వ్యూ తేదీలు, సమయం 26 న ఉ.10.00 గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ డి బి, మంథని. ఈ నెల 28న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్, 29న యూనియన్ బ్యాంక్, టి జి బి, కెనరా, కేడీసీసీ, ఐ సి ఐ సి మంథని బ్యాంకుల మిగిలిన అన్ని ఇతర బ్యాంకు శాఖలు.రాజీవ్ యువ వికాసం పథకానికి ధరఖాస్తు చేసుకున్న వారు ఒరిజినల్ దృవీకరణ పత్రాలు ఆధార్, పాన్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్, కుల దృవీకరణ పత్రం. రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం మొదలైనవి వెంట తీసుకొనివచ్చి ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

# క్రీడలు ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడాకారుల తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లాకు విచ్చేసిప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ కు తొలిసారిగా విచ్చేయగా వారికి మొక్కను అందజేసి శాలువాతో సత్కరించిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .తదుపరిజగిత్యాల పట్టణంలో గీత విద్యాలయం గ్రౌండ్ లో జగిత్యాల జిల్లా గంగపుత్ర సంఘం ఆధ్వర్యం లో గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ 2025 కార్యక్రమంలో పాల్గొనీ ,క్రీడాకారులను పరిచయం చేసుకొని,టాస్ వేసి క్రీడలను ప్రారంభించివిప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,గిరినాగభూషణం,నాయకులు అరవింద్,ఆరుముల్ల పవన్,మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్,తిరుపతి,అరవింద్,రాజేశం, నాయకులు, క్రీడా కారులు,తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఫ్రిజ్లో చెలరేగిన మంటలు

**ఆస్తి నష్టం**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ మోర పల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ విద్యుత్ ప్రమాదంలో ఫ్రిడ్జ్ నుండి మంటలు చెలరేగి మోర పల్లి గ్రామానికి చెందిన అబ్జాల్ బి ఇంటి నుండి పొగలు రావడంతో వెంటనే అప్రమత్తమైన గ్రామస్తులు సదానందం ఫైర్ స్టేషన్ కి సమాచారం అందించారు ఫైర్ ఇంజన్ సహాయం తో మంటలు అదుపులోకి తీసుకురావడం జరిగింది ఇంటిలోని వస్తువులు దగ్ధం అవ్వడం తో ఈ ప్రమాదం లో దాదాపుగా 3 లక్షల యాభై వేల వరకు ఆస్తి నష్టపరిహారం జరిగింది అని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని భాధితులు కోరారు

# అసంపూర్తిగా అంగన్వాడి భవన నిర్మాణం

**-పాలకుల నిరక్ష్యం..ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని నిర్మాణం**

**-అద్దె భవనంలో సాగుతున్న అంగన్వాడి భవనం**

**-వినియోగంలోకి తేవాలని కోరుతున్న గ్రామస్తులు విద్యాభిమానులు**

ఎండపల్లి, ప్రభాతవార్త:





అంగన్వాడీ,కేంద్రాలు సొంత భవనాలు లేక అరకొర వసతులు, అద్దె భవనాల్లో కొట్టుమిట్టా డుతున్నాయి. ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో కొన్ని అద్దె భవనాల్లో, మరికొన్ని ప్రాథమిక పాఠశాలల్లో, కొన్ని శాశ్వత భవనాల్లో నడుస్తున్నాయి. అయితే ఆశించిన మేర సొంత భవనాలు లేక ఐసీడీఎస్ లక్ష్యం నీరుగారుతోంది. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కొన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పరిస్థితులు మరీ దారుణంగా తయార య్యాయి. సొంత భవనాలు, అదిరిపోయే హంగులతో చిన్నారులకు ఆహ్లాదక రమైన వాతా వరణం అందించేలా అంగన్వాడీ కేంద్రాలు ఉండాలని ఆ శాఖ నిర్ణయిం చినప్పటికి క్షేత్ర స్థాయిలో మాత్రం నోచుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. కింది స్థాయి సిబ్బంది నిరక్ష్యం, బడ్జెట్లో అరకొర కేటాయింపు లతో అంగన్వాడీలు సమస్యల వల యంలో కొట్టుమిట్టా డుతున్నాయి, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణీస్త్రీలు, బాలింతలకు విశిష్ఠ సేవలు అందజేస్తున్న అంగన్‌వాడీలకు పక్కా భవనాలు లేకపోవడంతో పల్లె ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణం ఏళ్ల తరబడి కొనసాగుతున్నాయి. మండలంలోని పాతగూడూర్ గ్రామంలో మూడు అంగన్వాడి కేంద్రాలు ఉండగా అందులో ఎస్సీ కాలనీ లోనీ అంగన్వాడి కేంద్రం 3, గత కొన్ని సంవత్సరాల క్రితం అంగన్‌వాడీ భవన నిర్మాణం ప్రారంభించినా అది నేటికీ నిర్మాణం పూర్తి కాలేదు.దీంతో అరకొర వసతులతో అద్దె భవనం లో కాలం వెళ్లదీస్తు న్నారు. దీంతో అసలు అంగన్‌వాడీల ఏర్పాటు లక్ష్యమే దెబ్బ తింటుదని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన పూర్తిస్థాయిలో నిధులు రాకపోవడంతో కాంట్రాక్టర్ నిరక్ష్యంతో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం తో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది.పాలకులు మారినా తమ గ్రామ అంగన్‌వాడీ భవన రూపురేఖలు మాత్రం మారలేదని, ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం గా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభించాలని, అంగన్వాడి భవనాన్ని పూర్తి స్థాయిలో పూర్తి చేసి వినియోగం లోకి తేవడానికి కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవన నిర్మాణం అంశాన్ని ఉన్నత అధికారులకు నివేదించడం జరిగింది అధికారుల సూచన మేరకు అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాన్నీ వినియోగంలోకి తెచ్చే విధంగా ప్రయత్నం చేస్తాం

**-సూపర్వైజర్ ఎం,ఆండాళ్**

---

# ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

మండల టాపర్‌గా కలకోట శ్రీజ 989/1000

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో గొల్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితా లలో 90 శాతం, మొదటి సంవత్సరంలో 62 శాతం ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 76 శాతం సాధించినట్లు మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లు సుంకరి రవి,ఏనుగుల మల్లయ్య తెలిపారు. మోడల్ స్కూల్ సెకండ్ ఇయర్ ఎంపీసీలో కలకోట శ్రీజ 989/1000, మామిడిపల్లి హన్సిక 988/1000, ఎనగందుల వైష్ణవి 978/1000, బీపీసీలో గొర్రె స్పందన 943/1000, మ్యాడవరం దీక్షిత 902/1000, సీఇసీలో వడ్లకొండ మయూరి 961/1000, ఎస్సపల్లి స్ఫూర్తి 942/1000, పడాల పల్లవి 935/1000, మొదటి సంవత్సరం ఎంపీసీ లో బంక వైష్ణవి 464/470,నాగపురి శివాని 463/470,గుర్రం హర్షిత 460/470, బిపిసి లో పన్యాల మయూరి 412/430, కోలగాని అభిసారిక 385/430, సీఇసీలో ఏండ్ల జ్యోతిక 434/500,జెల్లా వైష్ణవి 432/500, చెవుల మేఘన 417/500,







ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో నార్ల రోషిని 929/1000 మార్కులు సాధించి జిల్లా స్థాయి ర్యాంకులు సాధించి కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ఫలితాలు సాధించామని ఇందుకు కృషి చేసిన అధ్యాపకులను, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ లు సుంకరి రవి,ఏనుగుల మల్లయ్య,సీనియర్ అధ్యాపకులు ఎం రమేష్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు

---

# రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తాం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త:

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పక్షాన కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మండలం దోనూర్ గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, ధాన్యాన్ని విక్రయించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ



ఇచ్చారు. ఏదైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగ నర్సింహులు, కుంట సుధాకం పాల్గొన్నారు.

---

# కన్నవారిని విస్మరిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ సత్యప్రసాద్.

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

వయో వృద్ధులైన కన్నవారిని విస్మరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బి.సత్యప్రసాద్ హెచ్చరించారు. మంగళ వారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రిం చిన వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన గోడ పోస్టర్లను,కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణకు సీనియర్ సిటీజేన్స్ యాక్టు 2007 రూల్స్ 2011 లోని అంశాలను ప్రజలకు అవగాహన కల్పిం చడానికి జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ గోడ పోస్టర్లను, కరపత్రాలను రూపొందించిన జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ నిరాదరణకు గురవుతున్న వయో వృద్ధులకు అందిస్తున్న సేవలను అభినం దించారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యద ర్శులు పి.ఆశోక్ రావు, కే.సత్యానా రాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,దేవేందర్ రావు,ఎం.డి.ఇక్బాల్, నారాయణ,కొండాపూర్ యాకూబ్ హుస్సేన్, జాఫర్,బాలయ్య, మధు సూదన్,జలజ,విజయ లక్ష్మి,జిల్లా,డివిజన్, వివిధ మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

వెల్గటూర్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామంలో మంగళవారం పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేసినట్టు పశు వైద్యాధికారిని పి. శ్రీప్రియ తెలిపారు. 26 ఆవులు 59 గేదెలకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలను వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిని పి. శ్రీ ప్రియ, విఏ నాగరాజు, ఓఎస్ లు రామ్ కుమార్, నారాయణ, చంద్రయ్య, మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి, రైతులు పెద్దపల్లి సత్తయ్య, సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**రెండు రోజులపాటు ఉత్సవ నిర్వహణ**

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని భీంరాజ్ పల్లి లో ఆలయ భూదాతలు చింతపండు తిరుపతిరెడ్డి శశికళ దంపతులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు నేడు బుధవారము, గురువారము రెండు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. బ్రహ్మశ్రీ అత్తులూరి బాల శంకర శాస్త్రి( ఆంధ్రప్రదేశ్ ), బ్రహ్మశ్రీ నాగుల మల్యాల వీరాచార్యులు( పెద్దపల్లి ) వేద బ్రాహ్మణుల కమిటీ బృందం కరకముల చేత పూజలు నిర్వహించబడును.నేడు గణపతి పూజ, స్వామివారికి విశేష అభిషేకము, అగ్ని ప్రతిష్టాపన హోమాలు నిర్వహించబడును. సాయంత్రం ఐదు గంటలకు మహిళల చేత సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించబడును. గురువారం రోజున, సర్వదేవత హోమాలు, మహా పూర్ణాహుతి, మహా కుంభాభిషేక, తీర్థ ప్రసాద వితరణ, ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో భక్త మహాశయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ బొమ్మెన కుమార్ కోరారు.

## ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ మోడల్ కళాశాల విద్యార్థినీలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామం కండ్లపల్లి తెలంగాణ మోడల్ కళాశాల విద్యార్థి విద్యార్థినీలు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విడుదల చేసిన ఫలితాలలో మొదటి సంవత్సరం 70 శాతం ఉత్తీర్ణత సాధించారు ఎంపీసీ లో బుడను నాగరాణి 457/470 పాంపల్లి శ్రీజ 456/470 ఇమ్మడి అశ్విత 450/470 బైపిసి లో ఎన్నుగుల్ల దీక్షిత 415/440 నలువల అక్షయ 408/440 సీఈసీ నందు నల్ల తేజస్విని485/500 మనీ చందన 412/500 దుమాల శ్రీజ 403/500 రెండవ సంవత్సరం ఫలితాలలో 71 శాతం ఉత్తీర్ణత పొందగా ఎంపీసీ లో షేర్ల అక్షయ975/1000 పంబల కావ్య 973/1000 ఉడ్నాల అరుణ్ కుమార్ 964/1000 జవ్వాజి శ్రీమణి 939/1000మండ ప్రవాణి 925/1000తోగిటి సంతోషిని906/1000 బైపిసిలో గొల్లపల్లి వైష్ణవి963/1000 జక్కుల స్రవంతి 914/1000 బోధనపు జ్యోష్న 907/1000వెల్లుల్ల పల్లవి 904/1000 సిఇసి నందు కె లక్ష్మి952/1000 టీ వైష్ణవి944/1000 మార్కులు సాధించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ డి సరితా దేవి వైస్ ప్రిన్సిపల్ కె నగేష్ అధ్యాపక బృందం అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన డైట్ ఉపాధ్యాయులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

మండలంలో ఎంపిక చేసిన 30 ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం కరీంనగర్ డైట్ కాలేజీ శిక్షణ ఉపాధ్యాయులు రాచల్ జ్యోతి, జీవనజ్యోతి, కళ్యాణిలు పరిశీలించారు. 30 పాఠశాలలను ఏప్రిల్ 16 నుండి 21 వరకు ప్రత్యక్షంగా పాఠశాలలను సందర్శించి పాఠశాల భవనాలు, తరగతి గదులు, మూత్రశాలలు, త్రాగునీరు, ల్యాబ్ ఫర్నిచర్,క్రీడా స్థలం, యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన కిచెన్ గార్డెన్,విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామన్నారు. డైట్ కాలేజీ శిక్షణ ఉపాధ్యాయులు, ఎంఈఓ రాజయ్య, సిఆర్పిలు మంగళవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో సమావేశమయ్యారు. రత్నాకర్ రెడ్డి, సిఆర్పిలు సదానందం, రామచంద్రం, కిరణ్ కుమార్, మంజుల, ప్రియాంక, సీసీఓ రజియా ఎంఐఎస్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి కార్యక్రమంతో భూ సమస్యలకు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

చందుర్తి, ఏప్రిల్22 ప్రభాతవార్త:



భూభారతి చట్టం 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టం 2025 పై రైతులు, ప్రతినిధులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజలకి భూభారతి చట్టం పై అవగాహన తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రీకరణ జరుగుతుందని, సమస్యను బట్టి తహసిల్దార్, ఆర్డీవో,కలెక్టర్ స్థాయిలో పరిష్కరించ వచ్చున్నారు. గ్రామస్థాయిలో భూ సమస్యలు



పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారిని ప్రభుత్వం త్వరలో నియమించనుందని చెప్పారు. 2014 జూన్ కి ముందు సాదా కాగితం, స్టాంప్ పేపర్ పై కొనుగోలు చేసి 12 సంవత్సరాలు సాగులో ఉన్నవారు దరఖాస్తు చేసుకున్న సాదా బైనామా దరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదార్ పాస్ బుక్ నందు అప్డేట్ చేస్తామని తెలిపారు. వారసత్వం/పౌతీ అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికీ గ్రామపంచాయతీలో నోటీసులు ఇచ్చి వారం రోజులు గడువు ఇస్తామని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చు అన్నారు. అలాగే పౌతి అమలు అయిన తర్వాత కూడా మార్పులకి అప్పీల్ చేసుకోవచ్చని చెప్పారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి ప్రతి రైతుకి 1బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరిచేస్తామని తెలిపారు. విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నెంబర్, సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీసేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తులు చేసుకునేలా భూభారతి పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు.అనంతరం పలువురు రైతులు సమస్యలను వివరించగా భూభారతి చట్టంలో రూపొందించినటువంటి అంశాలకు లోబడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ సిహెచ్.శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ , ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్ వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఎస్వీజేసీ విద్యార్థుల విజయకేతనం

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

ఇంటర్ ఫలితాలలో కరీంనగర్ ఎస్వీజెసి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనబరిచి విజయ భేరీ మోగించారనీ కళాశాల యాజమాన్యం ప్రకటించింది.మంగళవారం కరీంనగర్ ఎస్వీజెసి కళాశాలలో ప్రెస్ మీట్ నిర్వహించి ఫలితాలు వారు వెల్లడించారు.. ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం లో రాజశేఖర్ రెడ్డి 468,వెన్నెల 466,శ్రీనిత్య 466, హారిణి 465,అరుణ్ తేజ్ 464,సహస్ర 463,తమన్నా 463,సునీల్ 462, సంజన 462,హర్షవర్ధన్ 462 మార్కులు సాధించినట్లు వెల్లడించారు..అదేవిధంగా బైపీసీ విభాగంలో సహస్రా 437,శివ కుమార్ 437,శ్రీనిధి యాదవ్ 435,స్పందన 434, అనికేత్ మిశ్రా 434,శ్రీవల్లి 432,రుచిత 431, నిహారిక 430 మార్కులు సాధించినట్లు తెలిపారు.. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలి తాల్లో బైపిసి విభాగంలో దిలీప్ 994,, పద్మారాణి 992,స్ఫూర్తి 992,రోహిణి 989,హర్షిత 988 మార్కులు సాధించగా ఎంపీసీ విభాగంలో లిఖిత 992,స్ఫూర్తి 992,



రిషిక 991, లిఖిత్ గౌడ్ 989, మేఘన 988,కార్తీక్ 988,లావణ్య 987, త్రినిజ 987,రక్షి త 987 మార్కులు సాధించినట్లు వివరించారు. కరెస్పాండ్ ఉట్కూరి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గత పుష్కర కాలం నుండి రాష్ట్రస్థాయి మార్కులను ఎస్వీజేసీ విద్యా సంస్థ సాధించడం జరిగిందన్నారు. ఈ అద్భుతమైన విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కాంతాల రాంరెడ్డి, మేడ వెంకట వరప్రసాద్, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థల విజయభేరి

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:



ఇంటర్2025 ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కరీంనగర్ శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మ్రోగించారనీ కరీంనగర్ శ్రీచైతన్య జూనియర్ కళాశాల ఛైర్మన్ముద్దసాని రమేష్రెడ్డి తెలిపారు. మంగళవారం కరీంనగర్ శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముద్దసాని రమేష్ రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా అభ్యసించి గణనీయమైన మార్కులు సాధించి మెరుగైన ఫలితాలను రాబట్టారన్నారు. అంకిత భావంతో కృషి చేస్తే, సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారనీ తెలిపారు.ఇంటర్రెండవ సంవత్సర ఫలితాలలో యం.పి.సి విభాగంలో 1000 గాను ఆర్ వైష్ణవి 993, ఎ. లాస్వికా 992, జి. శ్రీనిత్య 991, పి. భరత్ రెడ్డి 991, ఇ. అకిరానందన్ 991, బైపిసి విభాగంలో ఎ. అభ్యుదయ 994, ఎన్. భార్గవి 992, పి. స్ఫూర్తిశ్రీ 990, బి. రోహిత్ 990. సిఇసి విభాగంలో ఎ. మధుమిత 961, యంఇసి విభాగంలో మెరుగు భానుప్రకాశ్ 951 మార్కులు సాధించినట్లు వెల్లడించారు.మొదటి సంవత్సర ఫలితాలలో యంపిసి. లో ఎ. లక్ష్మీ మహసిని 468, జి. శ్రీహిత 467, పి. హాసిని రావు 467, యం. సాత్విక 467, జి. శ్రీనిధి 467, కె. మైత్రి 467, 466 మార్కులు 22 విద్యార్థులు అదేవిదంగా 465 మార్కులు 14 విద్యార్థులు సాధించారన్నారు.బైపిసి విభాగంలో ఈ. అఖిల 437, ఔష సినివాసన్ 437, యస్ విఘ్న 436, వి. లహరి 436, అర్ అక్షయశ్రీ 436, సిహెచ్. కార్తిక్ 436, 430 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 13 మంది, యంఇసి విభాగంలో ఎల్ కమలేశ్ కుమార్ 474, సూర మనీష 470. సిఇసి విభాగంలో టి. హరిణి 492, కె. అంజలి 491 మార్కులు సాధించారనీ వివరించారు.నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీచైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని తెలిపారు. శ్రీచైతన్య గ్రూప్ అఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్ గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తున్నామని తెలిపారు. పటిష్టమైన ప్రణాళికలతో పాటు నిరంతర పర్యవేక్షణ, అధ్యాపకుల అత్యుత్తమ బోధన విద్యార్థులు పట్టుదల, అహర్నిషల కృషి ఫలితంగా శ్రీచైతన్య జూనియర్ కళాశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు, అత్యుత్తమ ఫలితాలతో విజయం సాధించారని అన్నారు. ప్రతి ఏడాది ఎంసెట్, నీట్, ఐఐటి జెఈఈ తదితర పోటి పరీక్షలలో విద్యార్థులు ర్యాంకులు సాధించి శ్రీచైతన్య ఆణిముత్యాలుగా నిలుస్తున్నారని తెలిపారు. అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఈ ఘన విజయంలో పాలు పంచుకున్న అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి,డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, రాధాక్రిష్ణ, మోహన్ రావు, ఎజియం శ్రీనివాస్, అధ్యాపక,అధ్యాపకేతర బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ

# ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**-రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శ కంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. జగిత్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షి ంచేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు ఈఈ హౌసింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన ఎమ్మెల్యే

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం పెద్దపల్లి జిల్లా లోనే అతిపెద్ద ప్రసిద్ధ శైవ క్షేత్రమైన ఓదెల మల్లిఖార్జున స్వామి వారి దేవాల్నయ పెద్దపల్లి నియోజకవర్గంలో ఉంది శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం అభివృద్ధి గురించి మరియు ఆలయంలో నిత్యం పూజలు నిర్వహించే ఒగ్గు పూజారుల సమస్యల పరిష్కారానికి అలాగే నియోజకవర్గంలోని పలు దేవాలయాల అభివృద్ధి పనుల గురించి మంగళవారం డా. బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి కొండ సురేఖను కోరినారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఒగ్గు పూజారులు గుంటి చేరాలు, అల్లం దేవేందర్, మొగిలి సంపత్, మద్దూరి గంగయ్య పాల్గొన్నారు



# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించిన ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును మంగళవారం ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ హర్షిత, రంజిని సందర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ వ్యవసాయ




మార్కెట్ల ను సందర్శిస్తున్న క్రమంలో మంగళవారం జమ్మికుంట మార్కెట్ యార్డును సందర్శించినట్లు వారు తెలిపారు. జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డ్ లో జరిగే క్రయ విక్రయాలను పరిశీలించి విధి విధానాలు, కాటన్ ఉత్పత్తి, జీన్నింగ్ మిల్లుల వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పాలక వర్గం సభ్యులు, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పట్ల అందరూ బాధ్యతయుతంగా ఉండాలి

## -- ఎంఈఓ శ్రీనివాస్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

పర్యావరణ పరిరక్షణ పట్ల అందరూ బాధ్యతాయుతంగా ఉండాలని హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ధరిత్రి



దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పిల్లలచే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విత్తన బంతుల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గురించి విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు తప్పని సరిగా వారి వారి కుటుంబ సభ్యుల పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక కొత్త మొక్కను నాటి వాటిని పరిరక్షించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు కూర్మాచలం వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, మచ్చ పవన్, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలంలో పోలీసులు పెట్రోలింగ్ డ్యూటీలో చేస్తుండగా అనంతపల్లి గ్రామానికి వెళ్లగా అక్కడ సయ్యద్ అలీ, ఎండి. చిన్న మదర్ టిఎస్ 02 యుఏ 6856 నెంబర్ గల ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. కాగా ఇసుక ట్రాక్టర్లు పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి విచారణ అనంతరం ఇరువురిని రిమాండు కు పంపించడం జరిగిందని ఎస్ఐ పృథ్వీరాజ్ గౌడ్ తెలిపారు. ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని ఎస్ఐ పృథ్వీరాజ్ గౌడ్ ఈ సందర్భంగా హెచ్చరించారు.



# త్వరలో 5జి సేవలు

## -- బిఎస్ఎన్ఎల్ డిఈ బిచ్చ

హుజురాబాద్, తెలంగాణ కేసరి:

త్వరలో బిఎస్ఎన్ఎల్ ద్వారా 5 జి సేవలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దీనిని ప్రజలు వినియోగించుకోవాలని హుజురాబాద్ బిఎస్ఎన్ఎల్ డిఈ ఎస్. బిచ్చ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ ను




మరింత ప్రజలకు చేరువ చేసే ఉద్దేశంతో టిసిఎస్ సహకారంతో సేవలను ప్రజలకు అందించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఏప్రిల్ మాసాన్ని కస్టమర్ సర్వీస్ నెలగా ప్రకటించిందని అన్నారు. ఈ మాసంలో కరీంనగర్, హుజురాబాద్, పెద్దపెల్లిలో సర్వీస్ క్యాంపులు ఏర్పాటు చేసి ఆ క్యాంపుల ద్వారా ప్రజల నుండి వచ్చే సూచనలు, సలహాలు పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు సర్వీస్ క్యాంపులు ఏర్పాటు చేసినప్పుడే కాకుండా ఆన్ లైన్ లో తమ ఫిర్యాదులు చేయవచ్చుని అన్నారు. ఫోర్ జి సర్వీసులను ఆత్మనిర్భర భారత్ పథకం కింద అతి త్వరలోనే 5 జి సర్వీసులుగా మార్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. జూన్ లోగా ఇది ప్రారంభం అయ్యే అవకాశం ఉందన్నారు. భారతీయ టెక్నాలజీ ఉపయోగించి సి డాట్ ద్వారా ప్రజలకు మొబైల్ సర్వీసులను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు కొన్ని సమస్యలను గుర్తించి టిప్ పద్ధతి ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని అన్నారు. తక్కువ ధరకే ప్రజలకు సేవలందించడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు ప్రైవేట్ సర్వీసుల కన్నా మెరుగైన సేవలు కోసం బిఎస్ఎన్ఎల్ సిమ్ములను తీసుకోవాలని, ఇంతే కాకుండా వైఫై సర్వీసులు కూడా అందుబాటులో ఉన్నట్లు అని తెలిపారు. ఈ సమావేశంలో ఏవో ఎస్. ఉపేందర్, ఎస్డిఈ ఆర్. సంతోష్, నవీన్ బాబు, విజయచందర్, విష్ణు ప్రసాద్, జి.టి.ఓ కిషన్ రాజు, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

బోయినిపల్లి, ప్రభాత వార్త:

అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బోయినిపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... బోయినిపల్లి గ్రామానికి చెందిన సుందరగిరి రాకేష్(24) తండ్రి మల్లేశం అను అతడు డిగ్రీ వరకు చదువుకొని కరీంనగర్ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడని, ఈనెల 17న బోయినిపల్లికి పండగకు ఉందని వచ్చి మరునాడు 18న ఉదయం బయటికి వెళ్లి వస్తానని తన బండి పై వెళ్లి అప్పటి నుండి ఇంటికి తిరిగి రాలేదని, ఫోన్ స్విచాఫ్ వచ్చిందని తన తండ్రి మల్లేశం తెలిపాడు. మంగళవారం మర్లపేట గ్రామ శివారులో ఏదో ఒక మగ వ్యక్తి శవం ఉందని తెలియడంతో మృతిని తండ్రి మల్లేశం అక్కడికి వెళ్లి తన కొడుకు మృతదేహం అని గుర్తుపట్టాడు. తన కొడుకు గత కొన్ని రోజులుగా ఏదో బాధలో ఉన్నాడని, ఎందుకలా ఉన్నావని అడగగా తన ప్రైవేట్ ఫోటోలు తన ఫ్రెండ్స్ దగ్గర ఉన్నాయని, అవి బయట పెడితే పరువు పోతుందని అని చెప్పాడని తెలిపారు. తన ఫోటోలు తన ఫ్రెండ్స్ బయట పెడతారని అనుమానంతో గాని మరే ఇతర కారణం వలన గాని తన కొడుకు చనిపోయి ఉంటాడని, తన కొడుకు మరణం పై తనకు అనుమానం ఉంని మృతుని తండ్రి మల్లేశం దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ పృథ్వీరాజ్ గౌడ్ తెలిపారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫలితాలు

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 68 మంది విద్యార్థులకు గాను 25 మంది ఉత్తీర్ణతను సాధించగా, 37 శాతం ఉతీర్ణత పొందినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన చరణ్ శివాని ఎంపీసి ద్వితీయ సంవత్సరంలో 666 మార్కులు, ఊకంటి శ్రుతి బిపిసి ద్వితీయ సంవత్సరంలో 777 మార్కులు, ఎస్. హర్ష వర్ధన్ సిఇసి ద్వితీయ సంవత్సరంలో 741 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అదే ఇంటర్ మొదటి సంవత్సరంలో 71 మందికి గాను 12 మంది ఉత్తీర్ణతను పొందారు. ప్రథమ సంవత్సరములో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు బి. చందు, ఎంపీసీ 277 మార్కులు, దాసరపు రజనీ బిపిసి లో 371, పసుల సాయి తేజ సిఈసి లో 264 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ చీఫ్ విప్ లక్ష్మణ్ కుమార్ కు రైతులు వినతిపత్రం అందజేత

**రైతుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలి**

**పంటలకు చివరితడి సాగునీరు అందించి ఆదుకోవాలి**

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్**

జూలపల్లి, ప్రభాతవార్త:

రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన పంటలకు చివరితడి సాగునీరు అందించాలని, రుణమాఫీ కాని అర్హులైన రైతులకు మాఫీ వర్తించేయాలని, పెట్టుబడి సాయం రైతుభరోసాను రైతులందరికీ వెంటనే ఖాతాల్లో వేయాలని కోరుతూ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి హాజరైన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మార్గమధ్యంలోని పంటపొలాల వద్ద ఆపి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రం అందించి, ఎండిపోతున్న పొలాలను చూపించారు. పంట చేతికొచ్చేదశకు చేరుకుందని నోటికాడ అన్నం నేలపాలయ్యేలా ఉందని తమను ఆదుకోవాలని రైతులు విప్ ను కోరారు. స్పందించిన ఆయన ఎస్సారెస్పీ ఎస్.ఇ తో ఫోన్ లో మాట్లాడి ఒక్క తడి కోసం ఎలాగైనా సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ తమది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించి తీరా టెక్నికల్ సాకులు చూపుతూ చాలా మంది రైతులకు రుణమాఫీ ఎగనామం పెట్టిందని ఆరోపించారు. రైతులకు పెట్టుబడి సాయం 15వేల చొప్పున ఇస్తామని చెప్పి, ఇప్పటికే రెండు



పంటల రైతు భరోసా ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటిని పరిష్కరించాలని, లేనిపక్షంలో రైతాంగం పక్షాన బీజేపీ పక్షాన జూలపల్లి మండల కేంద్రంలో నిరవధిక దీక్షల్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి సింగిల్ విండో డైరెక్టర్ కొమ్మ ఐలయ్య, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి గన్ను వెంకటరెడ్డి, రైతులు జంగం రాజమల్లయ్య, బొంగాని తిరుపతి, పెద్దిరెడ్డి గంగారెడ్డి, పుట్ట మల్లేశం, అమరగొండ స్వామి, సీపెల్లి శ్రీనివాస్, మోదుంపల్లి భూమయ్య, మానుమండ్ల సంపత్, మానుమండ్ల మల్లేశం, నెరువట్ల శంకర్, పెద్దల్ల ఐలయ్య, మాటూరి కొమరయ్య, వేంసాని ఐలయ్య, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# 2వ గని హెచ్ఓడికి టిబిజికెఎస్ నేతల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గని హెచ్ఓడికి యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన బొగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచడం, సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు, సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని, సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయుట గురించి,!! రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షి త మంచినీటి సౌకర్యం కల్పించాలని వినతి ద్వారా కోరారు. అనంతరం కార్మికులను కలిసి మాట్లాడారు. వినతి అందజేసిన వారిలో టిబిజికెఎస్ యూనియన్ సెంట్రల్ నాయకులు పొలాడి శ్రీనివాస రావు, దూట శేషగిరి, మీస రాజు, ఉప్పులేటి తిరుపతి, భాస్కర్, దేవేందర్, నరేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కేజీబీవీ విద్యార్థినిలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



రాజన్న సిరిసిల్ల జిల్లా కేజీబీవీ ఇంటర్ ఇంటర్ లో విజయగాతనం ఎగరవేశారు . మంగళవారం జిల్లా కేజీబీవీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభా కాన్నివరిచారు. ద్వితీయం సంవత్సరంలో ఎంపీసీ లో పి హాశ్విత 974/1000 కేజీబీవీ మరిపల్లి వేములవాడ గ్రామీణం, బైపీసీ లో . వైష్ణవి 982/1000, కేజీబీవీ సిరిసిల్ల, సీఈసీ లో ఏ. అశ్విని 913/1000, కేజీబీవీ తంగళ్లపల్లి ఎంపీహెచ్డబ్ల్యూ . రేష్మ, 968/1000, కేజీబీవీ తంగళ్లపల్లి మార్కులు సాధించారు.. ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ . లహరిక 457/470 కేజీబీవీ రుద్రంగి, బైపీసీలో సుష్మిత 424/450 కేజీబీవీ మరిపల్లి, సీఈసీలో రమ్య 454/500 కేజీబీవీ తంగళ్ళపల్లి మరియు ఎం పి హెచ్ డబ్ల్యు లో అర్చన 487/500 కేజీబీవీ తంగళ్ళపల్లి మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం మొత్తం 356 మంది విద్యార్థినిలు హాజరవగా 301 మంది ఉత్తీర్ణత సాధించారు.. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో 260 విద్యార్థినిలు హాజరవగా 193 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు అభినందించారు

## వీర్నపల్లి మండలంలో వరల్డ్ ఎర్త్ డే ప్రదర్శ

*వీర్నపల్లి ప్రభాత వార్త:*




భూతాపం నివారించడానికి చెట్ల పెంపకమే శరణ్యమని వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఉదయలక్ష్మి ్మ అన్నారువీర్నపల్లి మండల కేంద్రంలోని పి ఎం శ్రీ ఎంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ధరిత్రి దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ మానవుని స్వార్థం కోసం ప్రకృతి వినాశనం చేస్తూ, భూతాపాన్ని పెంచుతున్నామని, దీనికి నివారణగా చెట్ల పెంపకం ఒక్కటే శరణ్యమని అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులు ప్లేకార్డ్ లతో ప్రదర్శన నిర్వహించారు భూగర్భ జలాలు అడుగంటకుండా, వర్షాభావ పరిస్థితులు తలెత్తకుండా, భూమి వేడెక్కకుండా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత వహించి ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను పెంచాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నకిలీ ఏజెంట్ల అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

విదేశాలు పంపిస్తానని మోసం చేసిన నకిలీ ఏజెంట్లను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. ఏజెంట్లుగా వ్యవహారిస్తున్న నిజామాబాద్ జిల్లాకు చెందిన బుర్ర నర్సాగౌడ్, పెద్దపెల్లి జిల్లాకు చెందిన నాడెం నర్సయ్య కజకిస్తాన్ దేశానికి పంపిస్తామని మండల కేంద్రానికి చెందిన రేగుల మోహన్ వద్ద ఈ నెల 10 న ఒక లక్ష 75వేలు, బోయినపల్లి కి చెందిన పోలె తిరుపతి వద్ద ఒక లక్ష 80 వేలు ఫోన్ పే మరియు నగదు రూపంలో ఏజెంట్లు తీసుకొని వీసాలు మరియు విమాన టికెట్స్ ఇచ్చినట్లు బాధితులు పేర్కొన్నారు. నకిలీ వీసాలు అని తేలడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని బాధితులు అడిగిన ఫలితం లేకపోవడముతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి వారి ఇద్దరి నుండి మొబైల్స్ స్వాదినం చేసుకొని ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు. అమాయక ప్రజలను విదేశాలకు పంపిస్తామని మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్షోత్సవాలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త*



:గంభీరావుపేట మండల కేంద్రంలోని ఒకటవ, రెండవ అంగన్వాడి కేంద్రాలలో మంగళవారము పోషణ్ వక్షోత్సవాలు నిర్వహించారు. జిల్లా సిడిపిఓ ఉమారాణి ఆదేశాల మేరకు పోషణ్ పక్వాడ లో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను వివరించారు. పిల్లల శారీరక అభివృద్ధి, మానసిక అభివృద్ధి, భాషాభివృద్ధి సృజనాత్మకత సామాజిక అభివృద్ధి తదితర అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే వాటిపై వివరించారు. ఇందులో భాగంగా గర్భవతులకు శ్రీమంతాలు, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిడిపిఓ ఉమారాణి, వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, సిహెచ్ఓ రమేష్ లతోపాటు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గంభీరావుపేట, లింగన్నపేట సెక్టార్ అంగన్వాడీ టీచర్లు తల్లులు తదితరులు పాల్గొన్నారు

## వడ దెబ్బతో చిరు వ్యాపారి మృతి

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



వడ దెబ్బతో చిరు వ్యాపారి మృతి గ్రామస్తులను కలచి వేసింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మండలములోని వల్లంపట్ల గ్రామానికి చెందిన పాత భూమయ్య(54) అనే వ్యాపారి చుట్టూ పక్క గ్రామాల్లో వృత్తి రీత్యా అప్పుడప్పుడు సరుకులు కొంటూ తన వ్యాపారం కొనసాగిస్తుంటాడు. రోజువారీగానే మంగళవారం ఉదయం వ్యాపార నిమిత్తం సైకిల్ పై పక్క గ్రామం రహీంఖాన్ పేట వెళ్ళాడు. కొనుగోలు చేసిన కొద్ది సరుకును సైకిల్ పై పెట్టుకొని తిరుగు పయనమాయ్యడు. వడ దెబ్బ తాకడముతో మార్గ మధ్యలో రోడ్డుపై కుప్ప కూలి పోగా,అటుగా వస్తున్న తన చిన్నాన్న చూసి వెంటనే ఆసుపత్రి కి తరలించే లోపు మరణించినట్లు పేర్కొన్నారు. మృతుడు భూమయ్య కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## రాయరావుపేట అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

*బీబీనగర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

మండలంలోని రాయరావుపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లలకు మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ కార్యక్రమాల గురించి వివరించారు. చిన్నారులచే ఆటలు పాటలు పాడించారు. ప్రోగ్రెస్ కార్డ్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా అంగన్వాడీలో పిల్లలకు పౌష్టికా ఆహారం తోపాటు, అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుందని తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. సునీత అంగన్వాడీ టీచర్ కే. లక్ష్మి ్మ, ఆయా బి.మంజుల, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో సహస్ర ప్రభంజనం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*




ఇంటర్ ఫలితాలలో పట్టణంలోని సహస్ర జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. బైపీసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో బి. ప్రశాంతి 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలిచారు, జి. భాగ్యలక్ష్మి ్మ 982, కీర్తన 959, రిజ్వాన 948, హరిని 924 మార్కులు సాధించారు, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎం. కావ్య 989, వి.అక్షి త 987, డి.సాత్విక 969, ఓ.ఐశ్వర్య 962, కే. హర్షిత్ 959, జి.రామ్ చరణ్ 951 మార్కులు సాధించారు. సీసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో ఓ. అక్షయ 954, ఏ. నీలిమ 946 మార్కులు సాధించారు. అలాగే ఎంపీసీ ప్రథమ సంవత్సర విభాగంలో 470 మార్కులకు గాను వై. గంగోత్రి 460, జి. సౌమ్య 452, డి. కీర్తన 451, డి. శరణ్య 451 మార్కులు మరియు బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను పి. అక్షయ 429, జి. అంజలి 426, జి. సిరి 415 మార్కులు మరియు సిఇసి మొదటి సంవత్సరం విభాగంలో 500 మార్కులకు గాను జి. నిహారిక 486, జి. సాహితి, బి. లౌక్య 438 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచారు. వీరిని కళాశాల యజమాన్యం మరియు అధ్యాపక బృందం అభినందించారు

## రజయోత్సవ సభకు చీమలదండుల కదలాలి:

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజయోత్సవ సభకు ప్రజలు, టిఆర్ఎస్ శ్రేణులు చీమలదండులా కదిలి రావాలని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక పిఎస్ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ రజయోత్సవ సభ విజయవంతనికి నాయకులు, కార్యకర్తలతో సన్నాహా సమావేశంను నిర్వహించారు. దీనికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెక్కిన కాంగ్రెస్ పార్టీ... ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయడంలేదని విమర్శించారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చెయ్యడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. పదేండ్ల కెసిఆర్ పాలనలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, సాగునీరు, ప్రాజెక్టుల నిర్మాణం, ఐటీ కంపెనీల ఏర్పాటుతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని చెప్పారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని అన్నారు. ప్రజలు మంచేదో చెడేదో అన్ని గమనిస్తున్నారని అన్నారు. అనంతరం మండలంలోని కూరెళ్ళ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు నార్కట్పల్లి ప్రేమ్ కుమార్ బిఆర్ఎస్ గూటికి చేరాడు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై గులాబీ కండువాను మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ సమక్షంలో గులాబీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బిసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి యాస కవిత, మాజీ మండల అధ్యక్షుడు భాషబోయిన ఉప్పలయ్య, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, సోలిపురం అరుణ, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రమేష్ గౌడ్, పంజాల వెంకటేశం, గడ్డమీది రమేష్, ఘనగాని మల్లేశం, కోల్ల సత్తయ్య, నాయిని నరసింహారెడ్డి, మండల నాయకులు మామిడి శ్రీనివాస్, కాలె మల్లేశం, టిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు ప్రతి కంఠం శంతన్ రాజు, గడ్డం నర్సయ్య, యాదగిరి గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి హైమద్, పట్టణ విద్యార్థి అధ్యక్షులు గడ్డం సతీష్, మండల యువజన నాయకులు పంజాల రాజు, వినయ్ పాల్గొన్నారు.

## నేటి పరిరక్షణ పర్యవేక్షణ చేపట్టాలి

అదన కలెక్టర్ బి ఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నీతెలంగాణా ప్రభుత్వము ఆదేశముల మేరకు నీటి పరిరక్షణ, పర్యవేక్షణ నియంత్రణ సజావుగా వాచ్ డాగ్ కమిటీ సమావేశంతెలంగాణా ప్రభుత్వము ఆదేశముల మేరకు నీటి పరిరక్షణ, పర్యవేక్షణ నియంత్రణ సజావుగా పనిచేయడానికి వాచ్ డాగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోమంగళవారం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశమునకు జిల్లా కలెక్టర్ శ సత్య ప్రసాద్ ఐ. ఏ. ఎస్ ఆదేశముల మేరకు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీమతి బి.ఎస్. లత సమవేశం నిర్వహించారు ఈ సమావేశానికి వాచ్ డాగ్ కమిటీ సభ్యులు 5 డిఆర్డిఒ , డిపిఒ, ఏడి గ్రౌండ్ వాటర్, డిఇ (ఎం బి), డివై. ఈ ఈ పబ్లిక్ హెల్త్ డిస్టిక్ ఇరిగేషన్ ఆఫీసర్ ఈ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవో లు హాజరు అయినారు ఇట్టి సమావేశం జగిత్యాల జిల్లా లో నీటి పరిరక్షణ పర్యవేక్షణ మరియు నియంత్రణ సజావుగా జరుగుటకు తగు సూచనలు చేశారు జిల్లా కలెక్టర్ కార్యాలయం లోమంగళవారం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశమునకు జిల్లా కలెక్టర్ శ్రీ సత్య ప్రసాద్ ఐ. ఏ. ఎస్ ఆదేశముల మేరకు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీమతి బి.ఎస్. లత సమవేశం నిర్వహించారు ఈ సమావేశానికి వాచ్ డాగ్ కమిటీ సభ్యులు 5 డిఆర్డిఒ , డిపిఒ, ఏడి గ్రౌండ్ వాటర్, డిఇ (ఎం బి), డివై. ఈ ఈ పబ్లిక్ హెల్త్ డిస్టిక్ ఇరిగేషన్ ఆఫీసర్ ఈ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవో లు హాజరు అయినారు ఇట్టి సమావేశం జగిత్యాల జిల్లా లో నీటి పరిరక్షణ పర్యవేక్షణ మరియు నియంత్రణ సజావుగా జరుగుటకు తగు సూచనలు చేశారు.

## ఉద్యోగంలో చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తింపు

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగంలో చేసిన సేవలు స్థిర స్థాయిగా గుర్తింపు ఉంటాయని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ శుభమస్తు ఫంక్షన్ హాల్ లో శ్రీ బొల్లరపు రాజయ్య గంగలక్ష్మీ మ్మ గార్ల పదవి విరమణ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పదవి విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాక్షి ంచారు.వారి జీవితం విద్యార్థులకు,సహచరులకు ఆదర్శం అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో డీఈఓ రాము,నాయకులు బాలే శంకర్,దుమాల రాజ్ కుమార్,రిటైర్డ్ ఛ నారాయణ,ఆరుముల్లపవన్,సంపత్,మాజీ సర్పంచ్ తిరుపతి,ఉపాధ్యాయ సంఘం నాయకులు,నాయకులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాలలో సత్తా చాటిన అల్ఫోర్స్ విద్యార్థిని లహరి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ వారిచే విడుదల చేసిన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులకు 468 గాను సాధించిన జగిత్యాపట్టణానికి చెందిన సాందరికారి లహరి రాష్ట్రంలోనే టాప్ ర్యాంకర్ గా నిలిచింది.అల్ఫోర్స్ విద్యార్థిని సాందరికారి లహరి కిఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్వి.నరేంధర్ రెడ్డి ,ఆల్ఫోర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ జగిత్యాల ప్రిన్సిపాల్ రజిని మరియు లెక్చరర్స్ తల్లిదండ్రులు సాందరికారి ఉమ సురేష్ అభినందించారు. భవిష్యత్తులో పై చదువుల్లో కూడా ఉన్నతంగా ఎదగాలని వారు ఆశీస్సులతో అభినందించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించిన గూడ అక్షర

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం మంగళవారం రోజున వెలువడిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో రూరల్ పోరండ్ల గ్రామానికి చెందిన గూడ అక్షర ఇంటర్మీయట్ మొదటి సంవత్సరం ఎంపీసీ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి లో రెండో ర్యాంక్ సాధించడం జరిగింది

## వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే బిఎస్ఎన్ఎల్ లక్ష్యం

డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ వెంకటేశ్వర్లు దొరా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వినియోగ దారులకు నాణ్యమైన సేవలను తక్కువ ధరలకే అందించటం బిఎస్ఎన్ఎల్ లక్ష్ యమని డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ వెంకటేశ్వర్లు దొరా అన్నారు జగిత్యాల టెలిఫోన్ ఎక్చేంజ్ కస్టమర్ సర్వీస్ క్యాంప్ ని నిర్వహించటం జరిగింది ఈ కార్య క్రమంలో భాగంగా నూతన కస్టమర్లని చేర్చుకోనుటా జరిగింది. ఈ కాపు ద్వారా వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకోవటమే కాకుండా వాటికి తక్షణ పరిష్కారం కూడా చూపిస్తామని డి ఈ వెంకటేశ్వర్లు దొరా తెలిపారు. ఐ టి ఓ ఉదయవాణిఇమట్లాడుతూ లోకల్ సిగ్నల్ కవరేజ్ ఇష్యూ ని పరిష్కరించటానికి, కొత్త, టవర్స్ ని ఏర్పాటు చేయడానికి ఎప్పటికప్పుడు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళటం జరుగుతుందని త్వరలో అనగా డిసెంబర్ చివరికల్లా 5 జి సేవలను ప్రారంభించబోతున్నట్టు తెలిపారు ఇబి /ఎల్ సి సేవలను తక్కువ ధరలకే అందిస్తున్నాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ డిఇఎస్ శ్రీహరి ముంజ కె రఘువరన్ కాశీపేట రవీందర్ జె ఇ మీనయ్య లత కనక జహంగీర్ పాషా తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల లో వీడ్కోలు సంబరాలు.

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని ఎంపీ.పీ.ఎస్ జి.పి బీర్పూర్ పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించి పిల్లలకు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి భవిష్యత్తులో హైస్కూల్ విద్యలో కూడా ఆదిక్యం లో ఉండాలని మంచి క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా పేరు తెచ్చుకోవాల ని విద్యార్థిని విద్యార్థులకు సంస్కృతి కార్యక్రమాలు పాటల పోటీలు, ఆటలు, నిర్వహించి బహుమతులు స్వీట్స్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎంఈఓ శ్రీ నాగభూషణం పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిరి చందన మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉన్నత స్థాయిలో ఉండాలని,మంచి క్రమశిక్షణ తో ఉండాలని తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహ మూర్తి, పాఠశాల ఉపాధ్యాయిని సాహితీ, సి ఆర్ పి సురేష స్కావెంజర్ రాజ నర్సు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజాతోత్సవ సభను విజయవంతం చేయాలి

దావ వసంత సురేష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలు గొల్లపల్లి లక్ష్మీ మ్రపూర్ క్లస్టర్ ముఖ్య నాయకులు బస్ ఇన్చార్జిలతో సమావేశమై ఈనెల 27వ తారీఖున జరగబోయే సమావేశానికి వారికి దిశ నిర్దేశం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ 27 ఉదయం ప్రతి గ్రామాలలో పార్టీ జెండా ఎగురవేసి అందరు కలిసి బస్సు ఎక్కి వరంగల్ సభకు బయలుదేరి విజయవంతం చేయాలి అన్నారుఈ కార్యక్రమంలో రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు ఆనందరావు తుమ్మ గంగాధర్ పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ జడ్పీటీసీ మహేష్ మాజీ సర్పంచ్ లు ప్రవీణ్ గౌడ్ గంగారాం మాజీ ఎంపిటీసీ స్వప్న శ్రీనివాస్ సునీతా లక్మన్ పాక్స్ డైరెక్టర్ పొచమళ్ళు నాయకులు విజయ్ వెంకటేష్ గంగారెడ్డి రాంకిషన్ గంగారెడ్డి లక్ష్మణ్ శేఖర్ విజయ్ జనార్ధన్ రామ స్వామి నరేష్ రాజు కందుల శేఖర్ తిరుపతి యూత్ నాయకులు హరీష్ సన్నిత్ రావు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## పి యం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం వేడుకలు

పభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించండి..

జిల్లా విద్యాధికారి రాము

బీర్ పూర్ ప్రభాతవార్త:






జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో సోమవారం రోజున రోజున పిఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో పీఎం శ్రీ పథకంలో భాగంగా ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ప్రత్యేక అతిథిగా జిల్లా విద్యాధికారి కే. రాము పాల్గొన్నారు. పీఎం శ్రీ పథకం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కొరకు ప్రత్యేకమైన వసతులు సౌకర్యాలు మరియు నాణ్యమైన విద్య కొరకు కృషి చేస్తున్నది పీఎం శ్రీ పథకం ప్రభుత్వ పాఠశాలకు గొప్ప వరం లాంటిదని చెప్పారు. ఈ పీఎం శ్రీ పథకంలో భాగంగా పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి దేశభక్తి గీతం,భారత దేశ సంస్కృతి మంచి అలవాట్లు ,పర్యావరణ పరిరక్షణ, భరతనాట్యం, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ తెలంగాణ హర్యానా రాష్ట్రం నృత్యం, అక్షరాస్యత పాత్రాభినయం, నైతిక విలువలు, ఫోక్ డాన్స్, స్కిట్స్, చిన్నారుల ఆంగ్లం రైమ్స్, ఆకట్టుకున్నాయి.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఒకవైపు నాణ్యమైన విద్యను అందిస్తూ మరొకవైపు విద్యార్థులలో దాగివున్న అంతర్గత నైపుణ్యాలను వెలికి తీయడానికి కృషి చేస్తున్న బీర్పూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు గ్రహీత జూపాక సుదర్శన్ ను మరియు ఉపాధ్య బృందం ను అభినందించారు.అనంతరం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ ,ద్వితీయ బహుమతులను పర్యావరణ పరిరక్షణ కాన్సెప్ట్ తో కూడిన జ్యూట్ బ్యాగ్ లు , మెమొంటోలు అందించారు,అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు మరియు 100శాతం హాజరు శాతం పొందిన విద్యార్థులకు ప్రోత్సహించి బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పీఎం శ్రీ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను, వర్మి కంపోస్ట్ ,పైప్ కంపోస్టును పరిశీలించి తక్కువ కాలంలో ఆకుకూరను పండించి మధ్యాహ్నం భోజనం అందిస్తున్న ప్రధానోపాధ్యాయుని కృషిని అభినందించారు. కార్యక్రమ అనంతరం జిల్లా విద్యాధికారి , సెక్టోరల్ ఆఫీసర్ కొక్కుల రాజేష్ మరియు గౌరవ అతిథులక్కు ఘనంగా సన్మానం చేసి పర్యావరణ భావనతో కూడిన జ్యూట్ బ్యాగులు ,మెమోంటోలు ,పూల మొక్కలను బహుకరించినట్టు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరూప నాగభూషణం, జెడ్పిహెచ్ఎస్ బీర్పూర్ కాంప్లెక్స్ హెచ్ఎం సంగనభట్ల నరసింహమూర్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, సింగిల్ విండో చైర్మన్ ముప్పాళ్ళ రామ్ చందర్రావు గారు, మాజీ సర్పంచ్ గర్షకుర్తి శిల్పా రమేష్ గారు, వార్డ్ నెంబర్ గుడికందుల విజయ మరియు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి ,మండల అధ్యక్షులు కుమార్, జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల కోల్వాయి ప్రధానోపాధ్యాయులు సత్యరాజ్ మరియు బీర్పూర్ ప్రాథమిక పాఠశాల ,ఉపాధ్యాయులు ఎం .రమాదేవి, భోగ నాగరాణి, బి స్వరూప, బి .లలిత ,బి .మోనిక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇసిసిఇ డే వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 13వ డివిజన్ విఠల్ నగర్‌లో ఉన్న 5 అంగన్‌వాడీ కేంద్రాలు మంగళవారం ఇసిసిఇ డే, అన్యూవల్ డే వేడుకలను నిర్వహించాయి. అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారంతోపాటు సిలబస్ ప్రకారం చదువు నేర్పించడం ముఖ్య ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అసెస్మెంట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మినహాజ్ నౌషిన్, కొంకటి పద్మ, ఈసంపల్లి స్వరూప, బూర్ల హేమలత, ఆయాలు లక్ష్మి మ్మ, సుజాత, పద్మ, సఫియా తదితరులున్నారు.

## విశ్వహిందూ పరిషత్ ,బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో నిరసన

తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత

బీర్ పూర్ ప్రభతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని విశ్వహిందూ పరిషత్ బిజెపి ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి. వినతి పత్రం అందజేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హిందువులపై రోహింగ్యాలు దాడులకు పాల్పడుతున్నారని పేర్కొంటూ విశ్వహిందూ పరిషత్ మరియు బీర్పూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, మరియు బిజెపి సభ్యులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో నీ పలు ప్రాంతాల్లో జిహాదీలు హిందువులపై దాడులకు పాల్పడగా 12 మంది మరణించారని 500 మంది గాయాల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందువులపై దాడులు జరుగుతున్నప్పటికీ అక్కడ ప్రభుత్వం శాంతి భద్రతలు కాపాడటంలో పూర్తిగా విఫలమైందని కావున వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలి అని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ ముంతాజ్ బుద్దిన్ తరపున కార్యాలయంలో అందుబాటులో ఉన్న మండల గిర్దావర్ రాహుల్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బండారి రవి, బీర్పూర్ మండలం బిజెపి అధ్యక్షులు ఆడేపు నర్సయ్య, ఇన్చార్జి పాత రమేష్, నాయకులు ఘర్షకుర్తి రమేష్, మామిడిపల్లి లింగన్న, కస్తూరి లక్ష్మణ్, కటిక రెడ్డి సతీష్, ఆడెపు నగేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకి లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన కళమ్మ



హనుమంతుల కుమారుడు శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా కరీంనగర్ లోని అపోలో ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు డాక్టర్లు పరీక్ష చేసి ఒక కాలు తొలగించారు నిరుపేద కుటుంబం అని తమ సహచరుల ద్వారా తెలుసుకున్న సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు మంగళవారం అపోలో ఆసుపత్రిలో శేఖర్ ను పరామర్శించి పదివేల ఆర్థిక సహాయాన్ని అందించారు కోలుకున్న తర్వాత కాలుస్థానంలో కృత్రిమ కాలు అమర్చడానికి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు సహాయం చేసిన లైన్స్ క్లబ్ కు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ వలస నీలయ్య కోశాధికారి పూసాల సాంబమూర్తి సదానందములు పాల్గొన్నారు

## ఏప్రిల్ 24 న భూభారతిపై అవగాహన

తహసిల్దార్. సునీత

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ సునీత మాట్లాడుతూ 24 042025 గురువారం ఉదయం 10:00 గంటలకు భూభారతి పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో ఓదెల మండల కేంద్రంలో గల రైతు వేదిక లో భూభారతి పై అవగాహన సదస్సు నిర్వహించబడుతుంది ఇట్టి కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతు సంఘాలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## పకడ్బందీగా తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




ప్రాథమిక విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించడం కోసం రూపొందించిన తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్!! కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,!! 202425 విద్యా సంవత్సరంలో తొలి మెట్టు కార్యక్రమం ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు చదవడం రాయడం, గణితం లో కనీస అభ్యాసన సామర్థ్యం!! అందించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషి ప్రశంసనీయమని కలెక్టర్ అభినందించారు. ఉపాధ్యాయులు ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరంలో కూడా మరింత మెరుగ్గా ప్రాథమిక విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. తొలిమెట్టు కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడంలో కృషిచేసిన ప్రధాన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు కలెక్టర్ అభినందిస్తూ సర్టిఫికెట్ ను పంపిణీ చేశారు. అనంతరం జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న కల్వచర్ల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు!! శోభన్ రావు, మల్యాల జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు సత్య లక్ష్మిలను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ అధికారి పిఎం షేక్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 24 లోపు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. ఈ నెల 24 లోపు మండల, జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్సన్ గా పని చేయుటకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మండల స్థాయి, జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్సన్స్ గా పని చేయుటకు అర్హత గల ఉపాధ్యాయ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హత ఆసక్తి గల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, టిజిటి, పిజిటిలు, స్కూల్ అసిస్టెంట్, ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్లు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఈ నెల 24న సాయంత్రం 5 లోగా దరఖాస్తులను తగిన సర్టిఫికెట్స్, రిసోర్స్ పర్సన్స్ గా చేసిన సర్టిఫికెట్, ఇతర యాక్టివిటీ సర్టిఫికెట్స్ జతపరిచి విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందించాలని తెలిపారు. అభ్యర్థులను జిల్లా స్థాయి కమిటీ ఇంటర్వ్యూ డెమో సెషన్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, ఇతర వివరాలకు సమగ్ర శిక్ష జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ పిఎం షేక్ను సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో గాయత్రి విద్యార్థుల మార్కుల ప్రభంజనం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



2025 ఇంటర్మీడియట్ ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారు. ప్రథమ సంవత్సరం బైపిసి విద్యార్థిని సాన మెహవీన్కి 440కి గాను 436 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది. రాణియా షిఫా 440 మార్కులకు గాను 427, బి.వంశిక 440కి గాను 420 మార్కులను సాధించింది. అదేవిధంగా ఎంపిసిలో కే.అనుశ్రీకి 470 గాను 464 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది. శ్రీ హర్షిని 470కి 457, వందన 470కి 455 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో హిద్య 1000 మార్కులకు గాను 974 సాధించారు. బైపిసిలో స్పందన 1000 మార్కులకు గాను 962 సాధించారు. ఎంపిసిలో బి.అజయ్ 1000కి గాను 966 మార్కులు, మేకల ఉమా 1000కి 942, టి.వెంకట సాయి 1000కి గాను 932 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.

## 92 ఏళ్ల వృద్ధునికి విజయవంతంగా శస్త్ర చికిత్స

వైద్య బృందాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన 92 సంవత్సరాల వయస్సు గల గొట్టేముక్కల వీరారెడ్డికి జిల్లా ఆసుపత్రిలో నిర్వహించిన శస్త్ర చికిత్స విజయవంతం అయ్యింది. వీరారెడ్డికి ఎడమ వైపు తుంటి ఎముక ఫ్రాక్చర్తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏప్రిల్ 12న అడ్మిట్ అయ్యారని, ఎక్కువ వయస్సు, రెండు కిడ్నీలు సరిగా పని చేయకపోవడం, గుండె పని తీరు సామర్థం సగం మాత్రమే ఉండటం, కిడ్నీల పని తీరు తక్కువగా ఉండటంతో ఇతని ఇద్దరు కొడుకుల సమ్మతితో క్లినికల్ కార్డియోలజిస్టుతో 2డి ఎకో పరీక్షలు, ఇతర రక్త పరీక్షలు నిర్వహించి డాక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ భవాని, డాక్టర్ రాము, డాక్టర్ కె.శ్రీధర్, సూపరింటెండెంట్ పర్యవేక్షణలో ఈ నెల 22న శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు పేషెంట్ కండిషన్ నిలకడగా ఉందని తెలిపారు. అదేవిధంగా సుల్తానాబాద్ పట్టణంలోని దుర్గా నగర్కు చెందిన 32 సంవత్సరాల వయసు గల ఆసియ తబస్సుము ఫైక్ తీవ్రమైన కడుపు నొప్పితో ప్రైవేట్ ఆసుపత్రిలో సంప్రదించగా కడుపులో గర్భ సంచి పక్కన వున్నా ట్యూబ్ లో గర్భము ఏర్పడిరదని చెప్పారు. తరువాత అది పగిలిపోయి తీవ్ర రక్త స్రావముతో పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సంప్రదించగా డ్యూటీలో ఉన్నా డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రాము, డాక్టర్ కె.శ్రీధర్, సూపరింటెండెంట్ సకాలంలో స్పందించి ఆ మహిళకు అవసరం అయినా రక్త పరీక్షలు నిర్వహించి, పేషెంట్కి కౌన్సెలింగ్ ఇచ్చి, రక్తాన్ని ఏర్పాటు చేసి ఏప్రిల్ 22న క్రిటికల్ శస్త్ర చికిత్స నిర్వహించి మహిళా ప్రాణాలు కాపాడారని తెలిపారు. కాగా పలు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో అభినందించారు. జిల్లా ఆసుపత్రిలో, ఎంసిహెచ్లో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రతి గర్భిణీకి 2డి ఈకోతోపాటుగా ప్రతి ఆర్గాన్ని పరీక్షించే టిఫా స్కాన్లను అందుబాటులోకి తీసుకు వచ్చామని, కష్టతరమైన శస్త్ర చికిత్సలను సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నామని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## జిల్లాలో ఫస్టియర్లో 62.45 శాతం ఉత్తీర్ణ

## సెకండియర్లో 70.03 శాతం ఉత్తీర్ణత

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఫస్ట్ ఇయర్ 3827 మంది విద్యార్థులకు గాను 2390 విద్యార్థులు 62.45 శాతం ఉత్తీర్ణులు అయ్యారు. అదేవిధంగా సెకండ్ ఇయర్లో మొత్తం విద్యార్థులు 3797 విద్యార్థులకు గాను 2659 విద్యార్థులు 70.03శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా, తెలంగాణ రాష్ట్రంలో సెకండ్ ఇయర్లో 11వ స్థానాన్ని, ఫస్టియర్లో 12వ స్థానంలో పెద్దపల్లి జిల్లా నిలిచింది. గత సంవత్సరంతో పోలిస్తే మంచి ఉత్తీర్ణత శాతంతో జిల్లా చాలా మెరుగైన ఫలితాలు సాధించారు. ఇందులో ప్రభుత్వ కళాశాల ఫస్టియర్లో మంథని బాలికల కళాశాలలో 470 మార్కులకు 465 మార్కులతో ఎంపిసి గ్రూప్లో శ్రీజ ప్రథమ స్థానంలో నిలిచింది. సెకండ్ ఇయర్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల సుల్తానాబాద్ విద్యార్థి నవీన్ కుమార్ 980 మార్కులతో ఎంపిసి గ్రూప్లో మొదటి స్థానాన్ని పొందాడు. ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల గోదావరిఖని కళాశాలలో కే.స్ఫూర్తి 978 మార్కులతో హెచ్ఇసిలో ప్రథమ స్థానం పొందాడు.

## స్టార్ ఐకానిక్ అవార్డు కు ఎంపికైన రవీంద్రా చారి

ఓదెల ప్రభాతవార్త:

సాహిత్యం సముద్రం లాంటిది సాహిత్య కార్యక్రమాలలో మర్గా పాల్గొని ప్రముఖుల చేతుల మీదుగా అవార్డ్స్, రివార్డ్స్ సన్మాన సత్కారాలు అందుకున్నందుకు బెస్ట్ రైటర్ గా పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రాని కి చెందిన చిత్రకారులు యువకవి గవర్నర్ అవార్డు గ్రహ రవీంద్ర చారి కి అవార్డు రావడం పట్ల ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడకుంట లక్ష్మీ చిన్న స్వామి రవీంద్ర చారి కి శుభాకాంక్షలు తెలిపారు.

## 2వ గని హెచ్ఓడికి టిబిజికెఎస్ నేతల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గని హెచ్ఓడికి యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన బొగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచడం, సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు, సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని, సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయుట గురించి,!! రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షి త మంచినీటి సౌకర్యం కల్పించాలని వినతి ద్వారా కోరారు. అనంతరం కార్మికులను కలిసి మాట్లాడారు. వినతి అందజేసిన వారిలో టిబిజికెఎస్ యూనియన్ సెంట్రల్ నాయకులు పొలాడి శ్రీనివాస రావు, దూట శేషగిరి, మీస రాజు, ఉప్పులేటి తిరుపతి, భాస్కర్, దేవేందర్, నరేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి కృషితోనే మెరిట్ స్కాలర్ షిప్ సర్క్యులర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో ఏఐటియుసి కృషితో యాజమాన్యం మెరిట్ స్కాలర్ షిప్ సర్క్యులర్ జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణిలో కార్మికుల పిల్లలకు గతంలో 2000 ర్యాంక్ వచ్చి, ప్రభుత్వ కాలేజ్‌లో సీట్ వస్తే 10,000 రూపాయల స్కాలర్షిప్ వచ్చేదని, సంవత్సరానికి 57 మందికి గాను 6 నుంచి 8 మందికి మాత్రమే వచ్చేదని, దీని వల్ల చాలా మంది అర్హులైన కార్మికుల పిల్లలకు నష్టం జరుగుతుందని యాజమాన్యం దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జాతీయ స్థాయిలో పరీక్షలు ఉంటున్నాయని, కాబట్టి ఎక్కువ మందికి రావట్లేదని, దీనిపై గుర్తింపు సంఘం ఏఐటియుసి యూనియన్ 2024 నవంబర్ 28న కొత్తగూడెంలో డైరెక్టర్ పా స్థాయి సమావేశంలో మాట్లాడి 2000 ర్యాంక్‌కు బదులుగా 8000 ర్యాంక్ వరకు వచ్చిన వారికి 10వేల రూపాయల నుండి 16వేల పారితోషికం ఇవ్వడానికి యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దీనిపై యాజమాన్యం సర్క్యులర్ కూడా జారీ చేసిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## 2వ గని హెచ్ఓడికి టిబిజికెఎస్ నేతల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గని హెచ్ఓడికి యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన బొగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచడం, సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు, సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని, సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయుట గురించి,!! రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షి త మంచినీటి సౌకర్యం కల్పించాలని వినతి ద్వారా కోరారు. అనంతరం కార్మికులను కలిసి మాట్లాడారు. వినతి అందజేసిన వారిలో టిబిజికెఎస్ యూనియన్ సెంట్రల్ నాయకులు పొలాడి శ్రీనివాస రావు, దూట శేషగిరి, మీస రాజు, ఉప్పులేటి తిరుపతి, భాస్కర్, దేవేందర్, నరేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలు ముందంజ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ఇం టర్ ఫలితాల్లో కస్తూరిబా గాంధీ పాఠశాలలో 70 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయగా 57 మంది ఉత్తీర్ణులైనట్లు మొత్తం 81.4 !! వచ్చినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు అలాగే మోడల్ స్కూల్ లో ఇంటర్ ఫలితాల్లో మండలంలోని మల్యాల మోడల్ స్కూల్ విద్యార్థులుసెకండ్ ఇయర్ లో 68 మందికి గాను 47 మంది విద్యార్థులు పాసయ్యారని, అత్యధికంగా సెకండ్ ఇయర్ లో బైపీసీలో లింగాల అన్వర్ష 944/1000, సెకండ్ ఇయర్ ఎంపీసీలో ఒల్లాల రాజశ్రీ 910/1000 మార్కులు సాధించారని, ఫస్ట్ ఇయర్ లో 80 మందికి గాను 22 మంది విద్యార్థులు పాసయ్యారని ముత్యాల సంకీర్తన ఎంపీసీలో 344/470, గాజుల ప్రణవి బైపీసీలో 364/440 సాధించారని ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు.



## కటిన్నర సంవత్సరంలోనే అన్ని విధాలా ఆగమయిపోయిన తెలంగాణ

బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయండి

రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్రం బంగారు తెలంగాణగా మారడానికి ఎంతో దూరం లేదనుకుంటున్న సమయంలో కోడిపిల్లను గ్రద్ద తన్నుకుపోయినట్లు దూరదృష్టిలేని దురాశాపరుల చేతులలోకి అధికారం వెళ్లిపోయిందని, గత ఒకటిన్నర సంవత్సరంలోనే రాష్ట్రం అన్ని విధాలా ఆగమయిపోయిందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ పేర్కొన్నారు. తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ కొత్తగా ఆవిర్భవించిన రాష్ట్రాన్ని పురిటిబిడ్డలా సాకారని, పది సంవత్సరాల పాటు అహరహం శ్రమించి, మేథోమథనం చేసి, రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేయడానికి పథకాలు రచించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ధాన్యాగారంగా మలిచారని, సాగు జలాలకు, వనరులకు లోటులేకుండా చేసి, పదేళ్లలోపే రాష్ట్రాన్ని దేశంలోని అభివృద్ధి చెందిన రాష్ట్రాల సరసన నిలిపారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఈనాడు సాగునీటికి, తాగునీటికి కటకట ఏర్పడిరదని, ప్రజలంతా నిరాశా నిస్పృహలకు లోనయినారని ఆరోపించారు. ఒకప్పుడు వలసల జిల్లాగా పేరు పొందిన పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసి, ఎటుచూసినా పుష్కలమైన జలధారలు పారించారని, పొట్టను చేతిలో పెట్టుకుని వలసలు పోయిన వారంతా తిరిగి వచ్చి తమ పొలాలలో బంగారం పండిరచారని, ధాన్య సమృద్ధిలో మిగులు రాష్ట్రంగా తెలంగాణా ఏర్పడిరదని, అయితే కేవలం సంవత్సరంన్నర లోపే ఈ పరిస్థితి అంతా తారుమారయిపోయిందని, రాష్ట్రంలో ఎటుచూసినా నెర్రలు విచ్చిన పంటపొలాలే ఈనాడు కనిపిస్తున్నాయని, పండిన ధాన్యాన్ని కూడా సకాలంలో కొనే నాధుడు లేక అకాల వర్షాల బారిన పడి రైతన్నల నోటికి వచ్చిన కూడు కూడా దక్కని పరిస్థితి ఈనాడు రాష్ట్రంలో నెలకొని ఉందని పేర్కొన్నారు. ఈ దుస్థితికి కారణం కేవలం రాష్ట్రంలో ఈనాడు రాజ్యమేలుతున్న అసమర్థపాలననేనని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 27న వరంగల్‌లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ప్రజలను జాగృతం చేయాలని కెసిఆర్ భావించారని, ఈ సభను జయప్రదం చేయడం తెలంగాణాను ప్రేమించే ప్రతి ఒక్కరి కర్తవ్యమని, బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ విషయాలన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి సభలను జయప్రదం చేసే కర్తవ్యాన్ని నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

## రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలకు ఏర్పాట్లు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రాజీవ్ యువ వికాసం పథకం సబ్సిడీ రుణాలు పొందడానికి దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఎంపిక చేయడానికై బుధవారం నుంచి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న బుధవారం ఉదయం 10 గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్టీపీసీ రామగుండం శాఖ, 24న గురువారం ఉదయం 10 గంటలకు స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా ఫెర్టిలైజర్ సిటీ (మునిసిపల్ కాంప్లెక్స్) శాఖ, జల్లారం శాఖ, జ్యోతి నగర్ శాఖ, 25న శుక్రవారం ఉదయం 10 గంటలకు స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా గోదావరిఖని శివాజీ నగర్ శాఖ, విట్టల్ నగర్ శాఖ, లక్ష్మీ ్మ నగర్ శాఖ, ఎస్‌సిసిఎల్ శాఖకు సంబందించిన ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ తదితర కార్పొరేషన్ అధికారులు ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. కాగా, రోజుకు సుమారు రెండు వేల మంది అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజరు కానున్న నేపథ్యంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డిప్యూటీ కమీషనర్ వెంకట స్వామి పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, మెప్మా విభాగం సిబ్బంది ఈ కౌంటర్ల నిర్వహణ చూడనున్నారు. కాగా, ఈ పథకానికి నగర పాలక సంస్థ పరిధిలో సుమారు 11,500మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా, ఈ నెల 30 వరకు ఆయా బ్యాంకు శాఖల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు కొనసాగనున్నాయి. ౧.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



అంతర్గాం మండలం పెద్దంపేటలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతకు అండగా ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పాలనలో భాగంగా సన్న వడ్లు పండిరచిన వారికి బోనస్‌గా ఎటువంటి కోత లేకుండా ధాన్యం కొనుగోలు చేపడుతున్నట్లు తెలిపారు. సన్న వడ్లకు 500 రూపాయలు ఇవ్వడమే కాకుండా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పెంద్యాల మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉరుమెట్ల రాజలింగం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్ది తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు కుమార్ గౌడ్,!! కిషన్ సెల్ అధ్యక్షులు పల్లె రవీందర్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఊరటి మహేష్, తమ్మునేని కుమార్, బుష్పాక సాగర్, ఉప్పుల అశోక్, వేల్పుల కుమార్, ఉప్పుల వెంకటేష్, పెద్దల రమేష్, పెంద్యాల సాగర్, మహిళా నాయకురాల్లు, గ్రామ రైతులు తదితరులున్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి

కొనుగోలు కేంద్రం లో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష

రామగిరి, ప్రభాతవార్త:



యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని బేగంపేట, నవాబ్ పేట, కల్వచర్ల గ్రామాలలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో 83 శాతం ఉత్తీర్ణత

చందుర్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరంలో విద్యార్థులు 83 శాతంఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కే. దేవరాజం తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రెండవ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో చిలుముల రాంచరణ్ 984 మార్కులు, బీపీసీలో ముదిగంపల్లి పావని 922 మార్కులు సీఈసీ లో పిట్టల గ్రీష్మ 765 మార్కులు సాధించి కళాశాల టాపర్లు గారి నిలువగా, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 40శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో మ్యాదరి సృజన్ 407, బైపీసీలో బత్తుల సిరి చందన 397, సీఈసీలో మోత్కుపల్లి గౌతమి 348 మార్కులు సాధించి కళాశాల టాపర్ గారిని ఇచ్చినట్లు తెలిపారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు.